


## ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం దగ్ధం

వాహనదారులకు తప్పిన పెను ప్రమాదం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 23, మే 2026 16 పేజీలు



# వడగాల్పుల వేళ.. వరికొయ్యలకు నిప్పు పెట్టకుండా.. చర్యలు!

- నియంత్రణ చర్యలు చేపట్టిన అధికారులు
- ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ ప్రచారం
- వరి కొయ్యలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు
- బాధ్యులపై కేసుల నమోదుకు వెనకాడేది లేదు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** తీవ్ర ఎండలు, వడగాల్పులు వీస్తున్న నేపథ్యంలో వ్యవసాయ భూముల్లోని వరి కొయ్యలకు నిప్పులు పెట్టడం తగదని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పంటించి తగలబెడితే జరిగే ప్రమాదాలు నష్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒకవైపు పోలీస్ శాఖ అధికారులు అరవైపు అధికారులు ప్రచారం చేపట్టారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయిలో రైతులతో సంభాషణ చేస్తూ వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ నష్టాలకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ వెనకాడటం లేదు.

16 లో..

పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. వరి కొయ్యలను కాల్చకుండా భూసారం కాపాడుకోవాలని సూచిస్తున్నారు. వాన పాములు, సూక్ష్మజీవులు మంటలు నేపథ్యంలో నశిస్తాయి అన్నారు. ఎక్కువ ఎరువులు వేయాల్సి వస్తుందని దీంతో రైతుల పెట్టుబడి పెరుగుతుంది. గాలి కాలుష్యం చెందుతుంది. రహదారులపై పొగ కమ్ముకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను పాటించాలని అధికారులు రైతులకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. తీవ్ర ఎండలకు బయటకు వెళ్ళవద్దని జిల్లా పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు




# పేటలో భారీగా.. గంజాయి పట్టివేత

- సినీ పక్కీలో సరిహద్దులు దాటిస్తున్న నిందితులు
- రూ.1.50 కోట్ల విలువైన 300ల కిలోల గంజాయి స్వాధీనం
- వివరాలు తెలిపిన ఎస్పీ రోహిత్ రాజు

**అశ్వారావుపేట రూరల్, మే 22 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట సరిహద్దులో భారీ స్థాయిలో గంజాయిని పోలీస్‌లు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనల మేరకు అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, టాస్క్ ఫోర్స్, భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ జాయింట్ రైడ్ లో నలుగురు సభ్యుల అంతరాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠాను పట్టుకొని, సుమారు రూ.1.50 కోట్ల




16 లో..




# భద్రాద్రిని రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుదాం

- అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టిగా కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్
- అందరి సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం
- ఎమ్మెల్యేలు కూనంనేని, పాయం, కోరం
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

**కొత్తగూడెం, మే 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్

2వ పేజీలో...

## భద్రాద్రిని రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుదాం...

### మొదటి పేజీ తరువాయి..

మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్ ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో చేపట్టిన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై సమగ్రంగా వివరించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు . అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిరక్ష్యాన్లికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లా డుతూ... తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమి ష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజన జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమని, శాఖల సమన్వయంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోం దన్నారు. అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరుపై వివక్ష చూపొద్దు : అఖిలపక్ష కమిటీ

### ఎంపీ భువనగిరి కేనా.? ఆలేరు కు ఎంపీ కదా.?



**ఆలేరు, మే 22 (ప్రభాతవార్త) :**

ఆలేరు పట్టణం నుండి ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నప్పటికీ సరైన రైలు హాల్టింగ్ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రం లో అఖిలపక్ష సమావేశంలో నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఐదేళ్లుగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు సికింద్రాబాద్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రెండుసార్లు, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ఇటీవల ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే నిలయంలో రైల్వే జీఎంను కలిసి భువనగిరిలో పలు రైళ్లు ఆపాలని కోరినప్పటికీ, ఆలేరు రైల్వే హాల్టింగ్ అంశాన్ని ప్రస్తావించకపోవడం పక్షపాత వైఖరికి నిదర్శనమని అఖిలపక్ష కమిటీ ఆరోపించింది. “ఎంపీ భువనగిరికేనా? ఆలేరుకు ఎంపీ కాదా?” అని ప్రశ్నించిన కమిటీ నాయకులు, ఆలేరు ప్రజల అవసరాలను కూడా సమానంగా పరిగణించి తక్షణమే రైళ్ల హాల్టింగ్ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలని, పట్టణ అభివృద్ధి ప్రజల ప్రయాణ సౌకర్యాల విషయంలో ఎంపీ తక్షణ స్పందన చూపాలని అఖిలపక్ష కమిటీ కోరారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, వడ్డెమాను నరేందర్, ఎం చంద్రశేఖర్, కేమెడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, కుర్షిత్ పాషా, కందుల మధు, కమిటీ కారి అశోక్, మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్

**తుర్కపల్లి ,మే 22 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం ములకలపల్లి, పల్లెపహాడ్, తుర్కపల్లి ,గ్రామాల్లోని పిఎసిఎస్ మాదాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను రైతులను అడిగి తెలుసుకున్నారు లారీలు రోజురోజు ఎక్కువ సంఖ్యలో వస్తే మా ధాన్యం త్వరగా మిల్లులకు పోతాయని రైతులు వేడుకోగా వారికి లారీలు త్వరగా రోజురోజు వచ్చేలా ఏర్పాటు చేస్తామని చెప్పి అక్కడి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి రైతులకు సరియైన మోలిక వసతులు కల్పించి వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్ పాల్గొన్నారు

## నేడు సీఎం రాకకు భారీ బందోబస్తు

**యాదగిరిగుట్ట మే 22 ( ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నేడు జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో శంకుస్థాపనకు హాజరయ్యే సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమానికి డీఐజీ ఆధ్వర్యంలో డి ఐ జి ఆధ్వర్యంలో ఒక ఎస్పి ఏడు గురు డిఎస్పీలు, 20 మంది సీఐ లు,633 పోలీసులు మొత్తం 700 మంది తో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

## టౌన్ ఏసీపీ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని నగరంలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడిని ఖమ్మం అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. శుక్రవారం ఖమ్మం ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నెంబర్ లేని పల్సర్ మోటార్ సైకిల్ పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించినట్లు తెలిపారు. అతను గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామం, అంకిరెడ్డి పాలెం చెందిన అంతరరాష్ట్రా దొంగ అయిన పట్నాల వెంకట దుర్గ ప్రభు !! అఖిల్ 29 సం,, జిమ్ ట్రైనర్ గా గుర్తించారు. శుక్రవారం నగరంలోని శ్రీరాం నగర్ రోడ్డు నెం. 7లో ఒక మహిళ ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలో బంగారు చైన్ ను గమనించి ఎలాగైనా లాక్కొని దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, తనని ఎవరు గుర్తు పట్టకుండా ముఖానికి ఖర్చీఫ్ కట్టుకుని, తన మోటార్ సైకిల్ గుర్తు పట్టకుండా వుండేందుకు నెంబర్ లేకుండా, పల్సర్ అనే పేరు కనిపించకుండా అట్టి పేరుపై తెల్లటి స్టిక్కర్ అంటించి, ఆమె ప్రక్కనే తన మోటార్ సైకిల్ ను ఆపి, ఒక్కసారిగా ఆమెను వద్దకు వెళ్ళి చంపుతానని గట్టిగా బెదిరించి ఆమె మెడలో వున్న చైన్ బలవంతంగా లాక్కొని పారిపోతూ...తన మోటార్ సైకిల్ ఎక్కే క్రమంలో తను లాక్కొన్న చేతిలోని బంగారు చైన్ జారీ క్రింద పడినది. బాధితురాలు ఫిర్యాదుపై ఖానాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తిరిగి శనివారం మరలా అదేవిధంగా ఒంటరి మహిళలను, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడాలని ఉద్దేశంతో ఖమ్మం కు వస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కర్లపాలెం, పల్నాడు జిల్లా నర్సరావు పేట, ఒంగోలు జిల్లా అద్దంకి, గుంటూరు జిల్లా పొన్నూరు ఒంటరిగా వెళ్తున్న మహిళల లను లక్ష్యంగా మెడలో నుండి గొలుసులు లాక్కొని పోగా, ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాలలో నిందుతుడిని చూస్తే గుర్తు పడతారని, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో ఒంటరిగా వున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలలో గొలుసులు దొంగతనం చేద్దామని ఖమ్మం పట్టణం వస్తునట్లుగా నిందుతుడు తెలిపినాడని ఏసీపీ వివరించారు. ముఖ్యం గా తాను డబ్బులు లోన్ తీసుకున్న నిలీ। లు కట్టడానికి, తన కుటుంబాన్ని పోషించడానికి, తన విలాసవంతమైన జీవితానికి తనకు వచ్చిన డబ్బు సరిపోక పోవడంతో నేను ఎలాగైనా సులబంగా డబ్బు సంపాదించాలని అనుకుని ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో నుండి గొలుసులు లాక్కెళ్లాలని నిర్ణయించుకుని నేరలకు పాల్పడినట్లు తెలిపారు. ఒంటరి మహిళలు,వృద్ధులు ఇలాంటి నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తెలిపారు.

## మోటమర్రి లో 60 ఎకరాల సుబాబులు దగ్ధం

*బోనకల్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో మొక్కజొన్న దంటుకు



నిప్పంటించగా సమీపంలో ఉన్న సుమారు 60 ఎకరాల సుబాబుల తోటలు పూర్తిగా కాలిపోయాయి మేడా రామారావు మేడ అప్పయ్య బత్తినేని తిరుపతి స్వామి పారా గంగాధర్ రావు. కంచేటి ప్రసాద్ తదితరులకు చెందిన సుబాబులతోటలు కాలిపోయాయి ప్రధానంగా మొక్కజొన్న కంకులు సరిగ్గా ఏరుకునే వాళ్లు పొలాల రైతులు మొక్కజొన్న దంట్ల కు నిప్పంటించడంతో మంటల యాపించి సమీపంలోని సుబాబుల్ తోటలు దగ్ధమయ్యాయి

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*కల్లూరు, మే 22, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ రావికంపాడు గ్రామానికి చెందిన గంద్ర ఉపేంద్ర (32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం కల్లూరు నుండి చెన్నూరు వెళుతుండగా ఆవు అడ్డువచ్చి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలయి ఖమ్మం తరలించగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల రావికంపాడు గ్రామానికి చెందిన గంద్ర ఉపేంద్ర శుక్రవారం ఉదయం తెల్లవారు జామున వదలిపెట్టిన ఆవు జిడిబిపల్లి రోడ్డు మీద పడుకోవడంతో అట్టి పశువులను గుర్తించకుండా ద్విచక్ర వాహనం తగలడంతో తీవ్ర గాయాలైన యువకుడు తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు సహకారంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యం పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు .అతను భౌతిక దేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు స్థానికులు తెలిపారు .అతను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు ప్రధాన అనుచరులు అతని మృతితో చెన్నూరు రావికంపాడు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇతనికి తండ్రి శ్రీనివాసరావు, తల్లి శ్యామల, చిన్న కుమారుడు రాము ఉన్నారు. విషయం తెలుసుకున్న తల్లి తండ్రి కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీ నాయకులు చరవాణి ద్వారా ఘన నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలుగజేసి, ప్రగాఢ సంతపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనికెళ్లి..కూలీ మృతి..

*కొణిజర్ల మే 22ప్రభాత వార్త :*

ఉపాధి హామీ పనికి వెళ్లిన ఓ కూలీ అనుకోని రీతిలో గుండెపోటుకు గురై కుప్పకూలి,పని ప్రదేశంలోనే ప్రాణాలు విడిచిన ఉదయ విదారక ఘటన కొనిజర్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పాముల శ్రీను(45) రోజులాగే ఉదయం తోటి కార్మికులతో కలిసి ఉపాధి హామీ పనికి వెళ్ళాడు. పనిచేసే క్రమంలోనే ఆకస్మికంగా ఒకేసారిగా గుండెపోటుకు గురై కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది, కుటుంబ పెద్ద అనుకోని రీతిలో చనిపోవడంతో భార్యాబిడ్డలు కన్నీరు మున్నీరుగా వినిపించడంతో చూపరులను కంటతడికి గురిచేసింది . మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ



సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులుకేసు నమోదు చేసి అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు విచారణ చేస్తున్నామని స్థానిక ఎస్సై సూరజ్ తెలిపారు. తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో ఉపేంద్రయ్య,ఏపీవో అమ్మా జాన్, వైద్యులు, ఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు తెలుసుకొని ప్రభుత్వ సాయం అందేలా చేస్తామని కుటుంబానికి తెలిపారు. కాగా పెట్టి మృతదేహాన్ని పలు పార్టీలు పరామర్శించి ప్రభుత్వం నుండి తక్షణ పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

## ఎండ దెబ్బ కు యాచాకుడు మృతి

### అంత్యక్రియలు చేసిన అన్నం శ్రీనివాసరావు

*ఖమ్మం అర్బన్, మే 22(ప్రభాత వార్త )*

ఎండ దెబ్బ కు వృద్ధ యాచాకుడు మృతి చెందగా అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం నగరంలోని



మూడవ పట్టణ పోలీస్ పరిధిలో జి ఆర్ ఆయిల్స్ ఎదురుగా రోడ్డుమీద గుర్తుతెలియని యాచక వృద్ధుడు వడగలుపులతో మృతి చెందగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా వెంటనే స్పంది ంచిన మూడో పట్టణ సిఐ, ఎస్సై ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి మృతదేహాన్ని మార్చురీకి తరలించుట కొరకు ఖమ్మం నగరంలోని అన్నం ఫౌండేషన్ కి సమాచారం అందించారు. స్పందించిన అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలం వద్దకు అంబులెన్స్ తో చేరుకొని పోలీస్ అధికారుల సమక్షంలో మృతదేహం అన్ని పరిశీలించగా మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి.

*పినపాక,ప్రభాత వార్త,మే 22.*

మండల పరిధిలోని బోటుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సొలం మల్లమ్మ(50) తునికాకు కోయడానికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం వడదెబ్బకు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అధికారిక నిర్ధారణ వివరాలు తెలియాల్సి ఉంది.

## యూట్యూబర్ సాయినాథ్ ( ఓకే సాయి) కేసు నమోదు

*కారేపల్లి : మే 22 ప్రభాతవార్త*

నిరుద్యోగ యువకులకు ఆన్లైన్ క్లాసుల పేరుతో వేలాది రూపాయలు చెల్లించి మోసపోయామని బాధితుల ఫిర్యాదు మేరకు సింగరేణి మండలం కారేపల్లి కి చెందిన యూట్యూబర్ సాయినాథ్ అలియాస్ ఓకే సాయి పై చీటింగ్,ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయిందని కారేపల్లి ఎస్సై గోపి శుక్రవారం తెలిపారు. చీటింగ్ తో పాటు ఐటి యాక్ట్ కూడా ఉన్నందున ఈ కేసును సీఐ దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. వివరాల్లోకెళ్తే. ట్రాప్ షిప్పింగ్ కోర్సుల పేరుతో డబ్బులు కట్టి మోసపోయిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన కొందరు యువకులు ఇటీవల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు యూట్యూబర్ మోసాలపై ఓకే సాయి పై రెండేళ్లుగా అనేక ఆరోపణలు వస్తున్నా గతంలో అధికారులు పట్టించుకోలేదు.. ఆంధ్ర యువకులు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు ఓకే సాయి (బానోత్ సాయినాథ్) పై కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు చీ

## మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిలీ విలేకరులు

### ......100 డయల్‌కు స్పందించిన పోలీసులు..

### పోలీసుల అదుపులో నకిలీ విలేకరులు

*కారేపల్లి, మే 22 ప్రభాతవార్త*

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన గూగులోత్ విజయ భర్త పేరు కిషన్ అనే మహిళ తన రోజువారీ పనులకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యలో కారులో కూర్చొని మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటన చోటుచేసుకుంది. భాగ్యనగర్ తండాకు చెందిన నెట్ షాప్ నిర్వాహకుడు వాంకుడోత్ బన్సీలాల్, ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మెకానిక్ పచ్చిపాల వెంకటేలు నకిలీ విలేకరుల ముసుగులో చలామణి అవుతూ వారితోపాటు ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో మహిళపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో బాధితురాలు వెంటనే 100 డయల్‌కు ఫోన్ చేయగ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, వారు మద్యం సేవిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## కూలి బతుకులను చిదిమేసిన కారు వేగం:

### బచ్చోడు వద్ద రోడ్డుపై నెత్తుటి మరకలు!

### వికలాంగుడి చేతిలో స్టీరింగ్... ఆసుపత్రి పాలైన పేద కూలీలు:

### ప్రమాదం తర్వాత కనికరం లేకుండా నవ్విన సర్పంచి భర్తపై స్థానికుల ఆగ్రహం!

*తిరుమలాయపాలెం, మే 22 (ప్రభాత వార్త)*

రెక్కాడితే కానీ డొక్కాడని పేద కూలీల ప్రయాణం ఒక్కసారిగా నెత్తుటి మయమైంది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామ శివారులో, బీరోలు, చౌటపల్లి వెళ్లే ప్రధాన రహదారుల కూడలి వద్ద శుక్రవారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం అనేక కుటుంబాలను కన్నీటి సాగరంలో ముంచేసింది. లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ వాంకుడోత్ నాగేశ్వరరావు నరసింహుల గూడెం గ్రామ కూలీలను రఘునాథపాలెంలో పనులకు తీసుకువెళ్లి, తిరిగి తీసుకొస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బచ్చోడు గ్రామం మీదుగా వెళ్తున్న సమయంలో ఎదురుగా అతివేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి వారి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఢీకి ఆటో రెండు పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఆటోలో డ్రైవర్‌తో సహా తొమ్మిది మంది ఉండగా, ముగ్గురికి తీవ్ర గాయాలు, ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న కూలీలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి తీవ్ర రక్తగాయాలతో విలవిలలాడారు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయానికి ఆటో లేకుండా ఉంటే ఆ కారు పక్కనే ఉన్న చేనులోకి దూసుకెళ్లి చెట్లు ఢీ కొట్టి అందులో ప్రయాణిస్తున్న ఈదయ్య, భార్య సర్పంచి అరుణ ఇద్దరూ దుర్మరణం చెందేవారు. అంత వేగంగా వచ్చారు అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆటో అడ్డు రావడంతో కూలీల ప్రాణాలు గాల్లో దీపాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన కారును నడుపుతున్న వ్యక్తి రాజారం గ్రామ సర్పంచి మందుల అరుణ భర్త ఈదయ్యగా స్థానికులు గుర్తించారు. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని సాక్షులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆటోను ఢీ కొట్టిన అనంతరం ఈదయ్య కనికరం లేకుండా నవ్వుతూ కనిపించాడని, రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న కూలీలను చూసి కూడా చలించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన తీరుతో ఆగ్రహించిన అక్కడి ప్రజలు, స్థానిక పెద్దలు అతనిపై దాడికి దిగారని సమాచారం. ఈదయ్య వికలాంగుడని అందరికీ తెలుసు. అలాంటప్పుడు ఆయన కారు ఎందుకు నడుపుతున్నాడు? ఆయన నిరక్ష్యం వల్లే మా వాళ్లకు ఈ గతి పట్టింది. రోజు కూలీ చేసుకుంటేనే పూట గడిచే మాకు ఇప్పుడు ఆసుపత్రి ఖర్చులు ఎవరు భరిస్తారు? అంటూ గాయపడిన కూలీల బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒకవైపు పేదలు బతుకుదెరువు కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తుంటే, మరోవైపు అధికార దర్పంతో నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడపడం ఎంతవరకు సమంజసం? పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధ్యుడైన ఈదయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కూలీ కుటుంబాలకు తగిన న్యాయం, నష్టపరిహారం అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. వికలాంగులకు డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు ఏం చెబుతున్నాయి? అవి పాటించారా? పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.




**లింక్ డాక్యుమెంట్ పోయినది**

నేను అనగా బోడెపూడి కవిత D/O మదుసూదన్ రావు ఖమ్మం నివాసిని. నేను ఇంటి నుండి డాక్ మెంట్ నెంబర్ 312/96 తీసుకోని జిరాక్స్ కోసం వెలుతుండగా మార్గం మధ్యలో జారి పోయినది. దొరికిన వారికి పారితోషకం కూడా ఇవ్వబడును.

**ఫోన్ నెం 8897386186**

ఇట్లు : బోడెపూడి కవిత D/O మదుసూదన్‌రావు

# పర్ణశాల రామయ్యను దర్శించుకున్న రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా





దుమ్ముగూడెం ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పర్ణశాల ఆలయ కుటీరంతో పాటు, సీతానార చీరల ప్రాంతాలను సందర్శించి పర్ణశాల యొక్క విశిష్టతను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జ్ఞాపికను జక్కంపూడి రాజా దంపతులకు అందజేశారు అనంతరం దుమ్ముగూడెం ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన రాజా దంపతులకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు అమ్మవారి సారే తో పాటు పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాపు డివిజన్ నాయకులు ఆడబాల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ పర్ణశాల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు పూదోట సూరిబాబు పత్తివాడ జగదీష్ కుమార్ తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ టి పి సి సి మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లంక శ్రీనివాసరావు కారం నవీన్ ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ బైరెడ్డి సతీష్ కెల్లా శేఖర్ కెల్లాఅశోక్ వేణు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో సినీ దర్శకుడు మారుతీ, నటుడు సప్తగిరి

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :
ప్రముఖ సినీ దర్శకుడు మారుతీ దంపతులు, నటుడు సప్తగిరి శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న సినీ ప్రముఖులకు దేవస్థానం అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి పట్టాభిషేకం మహోత్సవంలో పాల్గొన్నారు. సినీ ప్రముఖుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొనగా, అభిమానులు వారిని చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు వారితో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనం ఎంతో



ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని సినీ ప్రముఖులు తెలిపారు.

# బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంజా సంతోష్

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:
భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణ బలోపేతంలో భాగంగా, భద్రాచలం పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు కుంజా సంతోష్‌ను బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వచ్చిన బాధ్యతను కేవలం పార్టీ పదవిగా కాకుండా గిరిజన సమస్యలను రాష్ట్ర స్థాయిలో బలంగా వినిపించే అవకాశంగా తీసుకుంటానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రవాణా, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో విలీనం చేసే అంశంపై కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే భద్రాచలం మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్నగుత్తికోయల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ హోదా కల్పించే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఇప్పటి వరకు స్థానిక స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేశామని, ఇకపై రాష్ట్ర స్థాయిలో భద్రాచలం మరియు గిరిజన ప్రాంతాల గొంతుకగా పనిచేస్తానని తెలిపారు.



# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం


## - వైభవపేతంగా రామయ్య పట్టాభిషేకం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శ్రీ సీతారాముల హెచ్చ కళ్యాణం వైభవంగా జరిగింది. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ,





కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ. వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. అనంతరం పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకొని రామయ్యకు మహా పట్టాభిషేకం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ క్రతువులు జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.




# భద్రాచలంలో ఈ నెల 24 నుంచి ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్

## - హెచ్ సి ఏ ఆధ్వర్యంలో శిక్ష

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ) నడుం బిగించింది. దీనిలో భాగంగా భద్రాచలం కాలేజీ గ్రౌండ్‌లోని చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ వేదికగా ఈ నెల 24వ తేదీ (ఆదివారం) నుండి ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హెచ్ సి ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్రటరీ చెరుకూరి వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి నాణ్యమైన క్రికెట్ శిక్షణ అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమన్నారు. తద్వారా స్థానిక క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికి హెచ్సిఏ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. భద్రాచలంలో నిర్వహించే ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో ప్రముఖ కోచ్‌లు చరణ్ తేజ, రవితేజ, శ్రీకాంత్ క్రీడాకారులకు మెళకువలు నేర్పించనున్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని భద్రాచలం పరిసర ప్రాంతాల్లోని చిన్నారులు, యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని, క్రికెట్‌లో మెరుగైన నైపుణ్యాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెరుకూరి వెంకట్ పిలుపునిచ్చారు.

# జూన్ 10వ తేదీ నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం

## - భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ



భద్రాచలం ప్రభాతవార్త :
భారత ఎన్నికల కమిషన్ చే జారీ చేయబడిన మూడవ దశ సర్ షెడ్యూల్ లో భాగంగా మన తెలంగాణ రాష్ట్రంలో జూన్ 15వ తేదీ నుండి అక్టోబర్ 01 తేదీ వరకు సర్ ప్రక్రియ నిర్వహించబడునని 119 (ఎస్ టి) భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఎన్నికల కమిషన్ మరియు తెలంగాణ సీఈవో ఆదేశాల మేరకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు భద్రాచలం ఓటర్ల ప్రయోజనార్థం సర్ మ్యాపింగ్ హెల్ప్ డెస్క్ నిర్వహించబడుతున్నదని ఆయన అన్నారు. కావున ఓటర్లందరు తమ ఓటు కార్డు, ఆధార్ కార్డులతో హెల్ప్ డెస్క్ ను సంప్రదించి ఓటర్ మ్యాపింగ్ చేసుకోగలరని ఆయన కోరారు. ఇతర

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

**–జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త :**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయములోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా జిల్లా స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అనిల్, జిల్లా రెవెన్యు అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకాష్, ఆసిఫాబాద్ రాజస్వ మండలధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్న రకం వరి ధాన్యానికి క్వింటళుకు 500 రూపాయల భోనస్, చేయూత పెన్షన్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, మహిళా శక్తి బ్యాంకు లింకేజి ద్వరా వడ్డీలేని ఋణాలు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివె విద్యార్థులకు అల్పహారం, కుటుంబ జీవిత భీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం, ఆయిల్ ఫాం సాగు వంటి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంట్నుదని పేర్కొన్నారు. సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తిసుకోవాలన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ రెవిన్యూ యం డెవిడ్ ముఖ్య మంత్రి సందేశం చదివి వినిపించారు. ఈ సందర్బంగా వ్యవసాయ, ఉద్యాన, గృహ నిర్మాణ, విద్యుత్, గ్రామిణాభివృద్ధి, పౌర సరఫరాల శాఖ అధికారులు తమ శాఖల అద్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**జిల్లా అభివృద్ధికి ఇదే కీలకం: కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 22, ప్రభాతవార్త:**






శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముఖ్యమంత్రి సందేశాన్ని సభకు చదివి వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారానే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగంగా అందించడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలలో ప్రజాపాలన సమావేశాలు పూర్తి చేసి ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, సమస్యలను క్రోడీకరించామని కలెక్టర్ వెల్లడించారు. 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్‌లు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతుల కల్పన, ఖిలరైవ్ అలైవ్‌ఖి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు, రైతు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులు గత మూడు నెలల్లో తమ శాఖల ద్వారా చేపట్టిన పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అలాగే రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల రోడ్‌మ్యాప్‌ను సమర్పించారు. ప్రజాపాలన స్ఫూర్తిని ప్రతిబింబించేలా కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మహిళా శిశు సంక్షేమం, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించారు. కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మోనిక, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, మే 22, ప్రభాతవార్త:**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మి రైస్ మిల్ లను మండల తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని, ఈ క్రమంలో అవసరమైన అమాలిన సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. టేకుమట్ల లోగల బాలాజీ గోదాం, కుందారంలో గల అన్నపూర్ణ రైస్ మిల్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలో గల గాయత్రి రైస్ మిల్ ను తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ప్రక్రియ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తిచేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన ఈత వనం గీత కార్మికులకు ధైర్యం చెప్పిన దావ వసంత సురేష్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ నర్సింగపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధం కాగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ప్రమాద స్థలాన్ని సందర్శించి, కాలిపోయిన ఈత చెట్లను పరిశీలించారు. అనంతరం బాధితులైన గీత కార్మికులను ఆమె పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ కష్టపడి పెంచుకున్న ఈత వనం ఇలా అగ్నికి ఆహుతి కావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వ పరంగా తక్షణ నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్ రావు, మహేష్, మల్లేష్ గౌడ్, గంగారెడ్డి, వేణు రావు, చంద్ర రెడ్డి, సన్నిత్, మల్లేష్, మన్మోహన్, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టర్ మిల్క్ ప్యాకెట్ల పంపిణీ

**కాల్వ శ్రీరాంపూర్–ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో శుక్రవారం ఐకేపీ సెంటర్ లో పని చేయు హమాలీ సభ్యులకు గ్రామ సర్పంచ్ యాదగిరి జ్యోష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బట్టర్ మిల్క్ పాకెట్స్ ని పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో తిప్పని శ్రావణి, శ్రవణ్, వార్డ్ మెంబెర్స్ చిన్న, సాగర్, మేడి రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో రైతులకు అధిక ఆదాయం



**ఓదెల, ప్రభాతవార్త:**పంట మార్పిడి పద్ధతులు పాటించి రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే రైతులకు అధిక దిగుబడులతో పాటు సుస్థిర ఆదాయం పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు ఓదెల మండలంలోని కొలనూర్ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో డాక్టర్ బి.సతీష్ చంద్ర రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకోవాలని, ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగుపై తిరుమల ఆయిల్‌పామ్ కంపెనీ సీఈఓ కేశు కళ్యాణ్ రైతులకు అవగాహన కల్పించారు.

## మాజీ ఎమ్మెల్యే దాసరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**జూలపల్లి, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దాపూర్ కు చెందిన పల్లె ప్రదీప్ గౌడ్, పల్లె సిద్దు లు ఇంతకుముందు బిజెపి పార్టీలో సోషల్ మీడియా చేశారు. బిజెపి పార్టీ లో ఇష్టం లేక బిఆర్ఎస్ పార్టీలో చేర్దామని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో మాట్లాడి ఇష్టపూర్వకంగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ ్మ నరసయ్య ఉన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ సీఐ**

మధిర మే 22 ప్రభాతవార్త:

నకిలీ విత్తనాలను విక్రయించడం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ విజయచంద్ర మధిర రూరల్ సిఐ డి మధు హెచ్చరించారు. శుక్రవారం మధిర మండలంలోని విత్తన దుకాణాలు ట్రాన్స్పోర్ట్ ఆఫీసులలో సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అయిన ఏ డి ఏ ఎస్. సిఐ తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం మాన్సూన్ సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిస్ లు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు పిసిలు కలిగి ఉండాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నమోదులు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు. హెచ్ టి కాటన్ ను నిషేధించబడినదని, ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. తదనంతరం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీస్ అయినా నవత క్రాంతి ఆఫీసుల్లో కూడా తనిఖీలు నిర్వహించి వారికి కూడా ప్యాకెట్లతోపాటు సంచులలో విడిగా వచ్చే విత్తనాల మీద ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ పాల్గొన్నారు.






## అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వ పాలన

**- డిప్యూటీ సీఎం చొరవతో శరవేగంగా మధిర పట్టణ అభివృద్ధి పనులు**

**- ప్రజా పాలనప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత**

మధిర మే 22 ప్రభాతవార్త :

అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు. శుక్రవారం ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,జిల్లాలో వివిధ పట్టణ,మండల ప్రతినిధులతో కలిసి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారంచుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టటం జరిగింది అని ఆమె అన్నారు.పట్టణంలో ఉన్న ప్రతి డ్రైనేజీలో పూడికలు తీయటం,దోమల నివారణకు దోమల మందు పిచికారి,తాగునీటి సరఫరా,వీధి దీపాల ఏర్పాటు మరియు రహదారుల మరమ్మత్తులపై ప్రణాళిక.సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,మరియు ఇతర పథకాలు సక్రమంగా చేరేలా చూస్తున్నామన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళుతున్నామన్నారు. పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.అండర్ డ్రైనేజీ పనులు,రిటైనింగ్ వాలు,హిందూ స్మశాన వాటికలో మహాప్రస్థానం నిర్మాణం,పర్యాటక అభివృద్ధి,బస్టాండ్ నిర్మాణం, మున్సిపాలిటీ కొత్త బిల్డింగ్ నిర్మాణం పనులు చేరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు.




## కమ్యూనిజంతో తుది వరకు కృషి చేసిన మందడపు

**- వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

మధిర మే 22 ప్రభాతవార్త:

కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న మధిర ప్రాంతంలో కమ్యూనిజం భావజాలంతో తుది వరకు పనిచేసిన వ్యక్తి నాయకుడు మందడపు నాగేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. దివంగత మందడపు నాగేశ్వరరావు వర్ధంతి సభ ఆయన స్వగ్రామం మల్లవరం లో గురువారం రాత్రి నిర్వహించారు. నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షత జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా,మల్లవరం ఎంపీటీసీగా నాగేశ్వరరావు యెనలేని సేవలందించారని,పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం శ్రమించారన్నారు.అనునిత్యం పేదల అభ్యున్నతి,సంక్షేమం కోసం పరితపించేవాడని,ఆయనను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. జమ్ముల జితేందర్ రెడ్డి.. మాట్లాడుతూ మధిర ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరణకు కృషి చేస్తూ పేదల పక్షపాతిగా, సమస్యల సాధన లక్ష్యంగా మందడపు నాగేశ్వరరావు కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు మందడపు రాణి, ఏనుగు గాంధీ తాటి వెంకటేశ్వరావు, యంగల ఆనందరావు , బత్తినేని నీరజ మచ్చ వెంకటేశ్వరావు మందడపు ధర్మతేజ కాంగ్రెస్ మండల నాయకులు కరివేద రాంబాబు గ్రామ శాఖ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

కల్లూరు, మే 22, ప్రభాతవార్త:

ఆర్థికంగా బలహీన కుటుంబానికి చెందిన ఒక పేద యువతి వివాహానికి సహాయంగా ముస్లీమ్ యూత్ కమిటీ సభ్యులు కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. సమాజంలో మానవత్వం, సహకారం, సేవాభావం ఇంకా కొనసాగుతున్నాయని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలబడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఒక అమ్మాయి వివాహం సంతోషంగా జరగాలని మనస్ఫూర్తిగా ఈ సహాయం అందించాము" అని తెలిపారు. స్థానిక ప్రజలు మరియు మస్జీద్ కమిటీ సభ్యులు సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి ఎంతో ఊరట లభించిందని తెలిపారు.



## ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు**

**- బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి**

**- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, మే22, ప్రభాతవార్త:



ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితాలను వెంటనే సమర్పించాలని అన్నారు. ఫారం6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గ పోరాటాల దిక్సూచి పర్సా...

**- కార్మిక హక్కుల రక్షణకై పోరాటమే పర్సాకు ఇచ్చే ఘనమైన నివాళి**

**- సిపిఎం సీనియర్ నాయకులు పి.రాజారావు**



**కొత్తగూడెం టౌన్, మే 22 ప్రభాతవార్త:**

కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలు ఉధృతం చేయడమే పర్సా సత్యనారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పి రాజారావు అన్నారు. కార్మిక ఉద్యమ నేత వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎమ్మెల్యే పర్స సత్యనారాయణ 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక సెవెన్ హిల్స్ దగ్గర నిర్మించిన పర్స స్థూపాన్ని రాజారావు ఆవిష్కరించారు. ముందుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రాజారావు మాట్లాడుతూ... మొదట గుంటూరు జిల్లా నుండి కారేపల్లికి వచ్చి పర్సా అక్కడి గ్రామస్తులతో పరిచయాలు పెంచుకున్నారు. గ్రామస్థులు పర్సాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలనుకున్నారునీ, మిన్నికంటి పర్వతాలు అనే మిత్రుడు పర్సాకు ఉద్యోగం వచ్చే వరకూ తనింటిలోనే ఆశ్రయం కల్పించాడనీ గుర్తు చేశారు. ఓ రోజున ఆయన పర్సను సింగరేణి హెడ్డాఫీసులో గుమాస్తాగా పనిచేసే దేవూరు శేషగిరిరావుకు పరిచయం చేశాడని, అప్పటికే శేషగిరిరావును సింగరేణిలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించేందుకు సుందరయ్య కొత్తగూడెంకు పంపారనీ గుర్తు చేశారు. ఆయన పరిచయంతో పర్స ఉద్యోగం సంపాదించారు. ఆయనకు కార్మికోద్యమంతో పరిచయాలు ఏర్పడ్డాయి. ప్రారంభంలోనే రహస్యంగా పని చేయాల్సి వచ్చింది. అది రెండో ప్రపంచ యుద్ధకాలం. ఆ కాలంలో కోల్, రైల్వేల్లో ఎలాంటి కార్యకలాపాలూ నిర్వహించడానికి వీల్లేదు. బొగ్గుగని పని ప్రాంతాలు మరింత నిషేధాజ్ఞలు ఉండేవి. రాజకీయ, ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు ఒప్పుకునేవారు కాదు. ఉద్యోగం బహిరంగంగానూ, ట్రేడ్‌యూనియన్ నిర్మాణం అజ్ఞాతంగానూ చేయాలి. తర్వాత కొంతకాలానికి పర్సాను టౌన్ కమిటీలోకి తీసుకున్నారు. 1944లో ఖమ్మంలో ఆంధ్ర మహాసభ జరిగింది. దీనికి దేవూరు శేషగిరిరావు పర్సాను వాలంటీరుగా పంపారు. సింగరేణిలో యూనియన్ కార్యకలాపాలు బహిరంగంగానే నిర్వహించడం మొదలుపెట్టారు. 1945 జూన్ 16న కొత్తగూడెంలో యూనియన్ ఏర్పాటు చేయడంలో పరస ముఖ్యమైన పాత్ర పోషించారు. కంపెనీలో యూనియన్ కార్యకలాపాలు పెరుగుతున్నకొద్దీ యాజమాన్యం చూపు పర్సాపై పడింది. డ్యూటీ అవర్స్‌లో యూనియన్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడనీ, యూనియన్ ఆఫీసులో చేయాల్సిన పనిని కంపెనీలో చేస్తున్నాడనీ అభియోగం మోపి పర్సాను పని నుంచి తొలిగించారు. దీంతో కంపెనీలో పెద్ద అలజడి నెలకొంది. పర్సాను పనిలోకి తీసుకోవాలని సుమారు నాలుగైదు వేల మంది కంపెనీ హెడ్డాఫీసు (కొత్తగూడెంలో ఉంది) ముందు బైఠాయించారు. దీంతో యాజమాన్యం దిగొచ్చింది. తిరిగి పనిలోకి తీసుకుంది. ఈ పోరాటమే కార్మిక వర్గంలో వస్తాను గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దింది. ఉద్యోగం ద్వారా కార్మిక వర్గ విప్లవంలో పూర్తిస్థాయిగా పాల్గొనలేనని భావించి పర్సా ఉద్యోగానికి రాజీనామా చేసి యూనియన్ బాధ్యతలు చేపట్టారనీ తెలిపారు. నాటినుండి పర్స కార్మికుద్యమాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడుగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారని తన యావత్ జీవితం కార్మికు ఉద్యమానికి అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఎజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ నర్సారెడ్డి బ్రహ్మాచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధర్మ, నబి, వీర్ల రమేష్, భూక్య రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, కోబల్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, సున్నం గంగ, మర్మం చంద్రయ్య, యాస నరేష్, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి...

**- ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశం**



**రుద్రంపూర్, మే 22 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా ఉదయం 7 గంటలకు వికేసిఎం ఏరియా స్టోర్స్ లో మధ్యాహ్నం 3 గంటలకు సివిల్, ఎస్ పిసి, డిస్పెన్సరీ మరియు ఎంవిటిసి డిపాఎర్ట్మెంట్ లకు ఎంవీటీసీలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గతంలో సాధించిన ఘన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, నాణ్యమైన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సూచించారు. సమావేశాలలో ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం, ఆర్థిక వ్యవహారాలు, లాభనష్టాలు, నాణ్యత, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలు, గనుల పరిస్థితులు, పోటీ పరిస్థితులపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి ప్రక్రియలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమయపాలన, రక్షణ నియమాల పాటింపు, సమర్థవంతమైన పనితీరుతో అధిక ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి రెగ్యులర్‌గా విధులకు హాజరవుతూ ఉత్పత్తి లక్ష ్య సాధనలో భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్‌కు బలమని వివరించారు. ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, ఏజిఎంఎం (ఫైనాన్స్) బీబత్స, డి.జి.ఎం. (ఐఈడి) యోహన్ గారు, (ఎస్.ఈ) నాగబుషణం, డిజిఎం (ఏరియా స్టోర్స్) లక్ష్మణమూర్తి, వికేసిఎం మేనేజర్ మురళి, ప్రాజెక్టు ఇంజనీర్ హరిప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎల్ .తిరుపతి, వీ.టి.సి మేనేజర్ లక్ష్మణ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐఈడి) వి.మణి,(ఏఐటిషయూసి) పిట్ సెక్రెటరీ ఎం.ఆర్.కే ప్రసాద్, (ఐ.ఎన్.టి.యూ.సి) పిట్ సెక్రెటరి గోపు కుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## వివోఏల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె

**పాల్వంచ ,మే 22,ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా వీఓఏల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు నోటీస్ జారీ చేసింది. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో మే 4న నిర్వహించిన సమావేశంలో వీఓఏల సమస్యలపై విస్తృతంగా చర్చించి, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో మే 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీఓఏలు నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు పేర్కొన్నారు. వీఓఏల సేవలను గుర్తించి తగిన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రధాన డిమాండ్లను వెల్లడించింది. వీఓఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, వారిని ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేసింది. అర్హులైన వీఓఏలకు కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా పదోన్నతులు కల్పించాలని కోరింది. అలాగే రూ.20 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం, ట్యాబ్‌లు అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమ్మె నోటీసుపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతావత్ శరత్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ఫా పవన్‌తో పాటు జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ,మే 22,ప్రభాతవార్త:**



కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ నెల 28న దేవస్థానానికి చెందిన ఫంక్షన్ హాళ్లు, షాపులు, ఇతర లీజు హక్కుల కోసం సీల్డ్ టెండర్ కమ్‌బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి కాంగ్రెస్ నాయకులు

**- డిఎస్పిని కలిసిన ఆళ్ల మురళి, డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న**

**కొత్తగూడెం క్రైమ్, మే 22 ప్రభాతవార్త:**

స్థానిక 3ఇంక్లైన్ పంచాయతీ సర్పంచ్ భర్త గాంధీ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిసిసి అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ మురళి కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ను కోరారు. పాత కక్షల నేపథ్యంలో గురువారం సాయంత్రం గాంధీ పై సీసాతో దాడి చేయడం జరిగింది. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పీ ఆదినారాయణను కలిసి దాడి చేసిన వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అన్నారు. డి.ఎస్.పి దోషులను ఎక్కడున్నా పట్టుకుని కఠిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



అనంతరం డీసీసీ దేవి ప్రసన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా కల్పిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే సహించబోమని హెచ్చరించారు.

# మూలగొడ్ల సత్యనారాయణకి నివాళులు

**ఖమ్మం అర్బన్, మే 22(ప్రభాతవార్త):**
నగరానికి చెందిన మున్నూరు కాపు పెద్దలు కీర్తి శేషులు మూలగొండ్ల సత్యనారాయణ దశదినకర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, సీనియర్ నాయకులు మూలగొండ్ల శ్రీహరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల, కె కె సి చైర్మన్ సిహెచ్ విప్లవ కుమార్, మూలగొండ్ల వేణు, నర్సింగ్ నాగేశ్వరరావు, జి శ్రీదేవి, పింగళి నరేష్, పగడాల చందు, కందుల, కందుల మోహన్ కుమార్ తదితరులు పాల్గొని వారి కుమారులు న్యాయవాది శ్రీధర్, నవీన్ కుమార్ వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు..



# ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం

**- ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్**

**- ఖమ్మం బ్రాంచ్ వారి సర్వసభ్య సమావేశంలో వక్తలు**

**ఖమ్మం గాంధీచౌక్, ప్రభాతవార్త, మే 22:**
ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం అని ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ కస్టమర్ల సమావేశంలో బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం ఖమ్మం కావేరి హోటల్ సమావేశ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు , మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు సొసైటీ వ్యవస్థాపకులు స్వర్గీయ వాసిరెడ్డి హనుమంతరావు చిత్రపటానికి పూలదండలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన వ్యాపార ప్రగతి, విజయాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి సభ్యులకు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ సొసైటీ ద్వారా త్వరలో ప్రవేశపెట్టబోయే నూతన పథకాలు, సేవల గురించి



సభ్యులకు అవగాహన కల్పించారు. సభ్యులు అడిగిన సందేహాలకు చైర్మన్ ఎండీ వెంటనే సమాధానాలు ఇచ్చి పూర్తి వివరణ అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పురపాలక పెద్దలు, రిలేషన్‌షిప్ మేనేజర్ జి. సాయిబాబు, బ్రాంచ్ మేనేజర్ కె. సైదేశ్వరరావు, సిబ్బంది కె. రాజేష్, టి. వరప్రసాద్, రామ్ గోపాల్, ఎం. మహేష్, ఎం. లక్ష్మణరావు, పి. దయామణి, జి. మేరీ శ్రీ పాల్గొన్నారు.

# మే 22 నుండి జూన్ 7 వరకు జాయలుక్కాస్ ఖమ్మం

**- "బ్రిలియన్స్ డైమండ్ జువెలరీ షో"తో మెరుస్తుంది**

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త ,మే 22:**
ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, మే 22 నుండి జూన్ 7, 2026 వరకు ఖమ్మంలోని తన షోరూమ్‌లో "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో"తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ జ్యువెలరీలో నైపుణ్యం, సొగసు మరియు ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉండనుంది. పెళ్లి సెట్ల నుండి సమకాలీన డైలీ వేర్ ఆభరణాల వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వతమైన సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే వస్తువులు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. జాయ్‌అలుక్కాస్ గ్రూప్ చైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ జాయ్ అలుక్కాస్ ఇలా అన్నారు. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది డైమండ్స్ యొక్క శాశ్వత ఆకర్షణకు మరియు జ్యువెలరీ డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం. ఖమ్మం మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగ సీజన్‌లో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు చక్కటి నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను



కనుగొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది."ఈ సందర్భంగా, ప్రదర్శన సమయంలో రూ. 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును ఇస్తుంది. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో జూన్ 7, 2026 వరకు ప్రత్యేకంగా జాయ్‌అలుక్కాస్ ఖమ్మం షోరూమ్‌లో జరుగుతుంది. సందర్శకులను డైమండ్స్ యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించమని ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి వస్తువు లగ్జరీ, ప్రేమ మరియు శాశ్వతమైన ఆకర్షణ యొక్క కథను చెబుతుంది.

# భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 22 :**
ఖమ్మం పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 139వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూభారతదేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల విముక్తి పోరాటాన్ని పరిశీలించినప్పుడు, మహాత్మా జ్యోతిరావు ఫూలే, డా. బిఆర్ అంబేద్కర్ పెరియార్ వంటి మహనీయుల సరసన నిలిచే తెలంగాణ నేత భాగ్యరెడ్డి వర్మ. ఆయన కేవలం ఒక సంఘ సంస్కర్త మాత్రమే కాదు; అణచివేతకు గురైన ప్రజల్లో ఆత్మగౌరవాన్ని, రాజకీయ చైతన్యాన్ని రగిలించిన ఉద్యమకారుడు. శతాబ్దం క్రితమే కులవ్యవస్థ, అంటరానితనం, మహిళలపై దోపిడీ, భూస్వామ్య నిరంకుశత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేసిన తొలి దళితబహుజన నాయకుల్లో ఆయన ఒకరు. నిజాం సంస్థాన కాలంలో దళితులు అమానుష అవమానాలకు, వెట్టిచాకిరికి, సామాజిక బహిష్కరణకు గురవుతున్న పరిస్థితుల్లో ఆయన తన జీవితాన్ని ప్రజా చైతన్యానికి అంకితం చేశారని నాయకులు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో



మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవి కుమార్ మాల మహానాడు నేతలుతోగరు భాస్కర్, కొట్టే నాగేందర్ పెరుమాళ్ల పల్లి శ్రీనివాస్ , దాసరి శ్రీను కామ ప్రభాకర్ కొరివి భాస్కర్ కొరివి దయానంద్ , పాలపాటి మిన్ను , పాగా యోనా తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ముందంజ**

**- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మే 22, ప్రభాతవార్త:**



ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ల పేరుతో పాత లబ్ధిదారులకు కోతలు వేయొద్దు

**- బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్**

పినపాక, ప్రభాతవార్త, మే 22:
కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే కొత్త ఆసరా పెన్షన్ల మంజూరులో భాగంగా పాత పెన్షన్ లబ్ధిదారులకు కోతలు విధించడం అన్యాయమని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కొత్త పెన్షన్ల పేరుతో ఆర్భాటం చేస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లను 200 నుంచి 2000కు, వికలాంగుల పెన్షన్లను 500 నుంచి 4000 రూపాయలకు పెంచి పేదలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఒంటరి మహిళలకు కొత్తగా పెన్షన్లు కల్పించడం, 57 సంవత్సరాలకే ఆసరా పెన్షన్ అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు కేసీఆర్ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తున్నామని ప్రచారం చేస్తూ పాత లబ్ధిదారులలో సుమారు 50 శాతం మందికి కోతలు విధిస్తోందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, పాత పెన్షన్లలో ఎలాంటి కోతలు లేకుండా అర్హులైన అందరికీ కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పినపాక పీఏసీఎస్ చైర్మన్ ఎంపీఎస్ఆర్ఎస్ వర్మ, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి నరసింహారావు, సీనియర్ నాయకులు రాయల సత్యనారాయణ, సూరినేని ధర్మయ్య, సుగ్గాల శ్రీకాంత్,కొట్టెం ప్రసాద్,రుద్రరాజు విశ్వనాథరాజు,బోద సర్వేశ్వరరావు,ఈసం వెంకటేశ్వర్లు,సింహాద్రి రాజు తదితరులు పాల్గొన్నారు.






## జీలుగు విత్తనాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మే 22:



మణుగూరు పీఏసీఎస్ సొసైటీ కార్యాలయం వద్ద పచ్చి రొట్టె ఎరువుల జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వర్ రావు, ఏడిఏ తాతా రావు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓరాహుల్ రెడ్డి, ఏఈఓ లక్ష్మణ్ రావు, డైరెక్టర్ తెల్లం నరసింహ రావు, గుమ్మల రాంబాబు, సీఈఓ సునీల్, రైతులు సొందె బాలరాజు, మల్లిడి శ్రీనివాసరావు, కొమరం పాపారావు ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

పినపాక, ప్రభాతవార్త, మే 22:
రోజురోజుకు మండుతున్న ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తోగూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్ సూచించారు.తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు.వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికులు పని సమయంలో తరచూ నీరు తాగడం, తలకు గుడ్డ కట్టుకోవడం,ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ సందర్భంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లతోపాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కార్మికుల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఉపాధి హామీ పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని, కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో అనిపెద్ది జంపయ్య, పులుగుజ్జు సాంబశివరావు, అంకతి సమ్మయ్య,కొండా యాకుబ్,దాసరి కుమార్,వడ్డె వినోద్, గద్దం మధు,అనిపెద్ది సాయి తదితరులు పాల్గొన్నారు.



## నూతన హ్యాండ్ బోర్‌కు భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, మే 22:



పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం మణుగూరు మండలం తో గ్గూడెం శ్రీ సమ్మక్క, సారలమ్మ ఆలయం వద్ద భక్తులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా హ్యాండ్ బోర్ వేసేందుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, సర్పంచులు కలబోయిన మాధవరావు, మడకం కృష్ణ, జగిడి ప్రసాద్, రాములు గారు, ఉప సర్పంచ్ కొమరం మహేష్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్రావు, వార్డ్ మెంబెర్స్, ఆలయ కమిటీ పూజారమ్మ, చైర్మన్, కమిటీ మెంబెర్స్, మహిళా నాయకులు, స్థానిక రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయం..!

**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నూతన దంపతులు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22:
మణుగూరులోని పీవీ కాలనీలో శుక్రవారం నూతనంగా వివాహం చేసుకున్న చెలికాని సుధాకర్, అంకిత దంపతులు వివాహానంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆశీస్సులు అందుకున్నారు. వృత్తిరీత్యా సింగరేణి ఉద్యోగి అయిన పెళ్లికొడుకు తండ్రి ఫ్రాన్సిస్ కోరిక మేరకు నేరుగా పెళ్లి జరిగిన వెంటనే అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని నివాళులర్పించిన అనంతరం రిసెప్షన్ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన వధూవరులు అంబేద్కర్ ఆశీస్సులు పొందిన తీరు స్థానికులు, బంధువులను ఆకట్టుకుంది. దీంతో నూతన దంపతులను స్థానికులతో పాటు బంధువులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## మణుగూరులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు

మణుగూరు, ప్రభాతవార్త, మే22:
పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీలో రూ.2 కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్‌లో రూ.44.15 లక్షలతో, మామిడి తోట ఆదర్శనగర్‌లో రూ.47.10 లక్షలతో, శివలింగాపురంలో రూ.44.20 లక్షలతో, మణుగూరు పట్టణంలో రూ.47 లక్షలతో డ్రైనేజీ,మౌలిక వసతుల అభివృద్ధి పనులకు, అదేవిధంగా పీకే1 సెంటర్ ప్రాంతంలో రూ.33 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కురం రవి, గణేష్ రెడ్డి, 14 ట్రైబ్ అధ్యక్షులు దుగ్గంపూడి పాతూరి వెంకన్న, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, జర్పుల జగన్, కొర్లకుంట అప్పారావు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ

కల్లూరు, మే 22, ప్రభాతవార్త:



కల్లూరు మాజీ ఉపసర్పంచ్ రాచమళ్ళ నాగేశ్వరరావు జానకి కుమారి దంపతుల వివాహ వార్షికోత్సవము సందర్భంగా వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు శుక్రవారం కల్లూరు బస్టాండ్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ దాత రాచమళ్ళ నాగేశ్వరరావు జానకి కుమారి దంపతులకు టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున, కల్లూరు ప్రజల తరపున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వివాహ వార్షికోత్సవ వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినందుకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఏటీయం సేవల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరు ఏరియా టీబీజీ కేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ.టి యం సేవల్లో తరచూ ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని ఏరియా టీ బీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం ఎస్బి ఐ బ్రాంచి మేనేజర్ శివ కృష్ణ ను కలిసి సమస్యలను ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు బోద్దుల ప్రవీణ్ కుమార్ మునిగేల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల వేతనాల పెంపు ప్రకటనలో స్పష్టత, సమగ్రత లేదు: టీయుసీఐ

**ఇల్లందు అర్బన్, మే 22, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కోటి 11 లక్షల మంది కార్మికులకు వేతనాలు పెంచుతున్నానంటూ చేసిన ప్రకటన ప్రకటనలో స్పష్టత లేదని అన్నారు. ప్రకటనలో గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు జోన్లుగా ప్రకటించడం, ప్రకటించిన వేతన పెంపులో సమగ్రత, స్పష్టతలేదు. అయితే ముఖ్యమంత్రి ప్రకటించిన దాంట్లో అనేక ప్రశ్నలు కార్మికుల ముందుకు,వస్తున్నాయి. అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ పావలి శుక్రవారం 22 మే ఒ ప్రకటనలో వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లు ఉన్నాయి. వాటిల్లో ఐదు జీవోలకు 2021లో బేసిక్ వేతనం 18000గా నిర్ణయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దానిని తుంగలో తొక్కారు. వాటి బేసిక్ వేతనం గురించి మాట్లాడకుండా, కొత్త ప్రతిపాదనలతో ముందుకు రావడం అనేక అనుమానాలకు దారి తీస్తుంది. బేసిక్ వేతనాన్ని పెంచకుండా, వీడిఏకు సంబంధించినది ప్రకటన లేకుండా ఏక మొత్తంగా జీతాల పెంపకం ప్రకటించడంలో స్పష్టత లేదు, సమగ్రత అంతకన్నా లేదు. ముఖ్యమంత్రి గారు చూపించిన వేతనాలు ఏ రంగ కార్మికులకు వస్తున్నాయి అనేది కూడా చెప్పకుండా, వాటి మీద ఎక్కువ మొత్తంలో జీతాలు పెంచుతున్నట్టు ప్రకటించడం హాస్యాస్పదం. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ జీవో 11 ప్రకారం నేడు అన్‌స్కిల్డు 13,098, సెమి స్కిల్డు 14,287, స్కిల్డు 15,476, హైలీ స్కిల్డు 23,683 ప్రస్తుతం చెల్లిస్తున్నది. ముఖ్యమంత్రి ప్రకటించిన దాంట్లో రూ.20 వేలుగా ప్రకటించారు. దీనితో రూ.23,683 వస్తున్నా హైలీ స్కిల్డు 3,683లు కోత విధించారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో చేస్తున్న అన్ని ప్రాంతాల్లో అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకి ఒకే వేతనం వారికి అమలు అవుతుంది. వివిధ కేటగిరీలలో ముఖ్యమంత్రి ప్రకటించిన దాని కంటే ఎక్కువే పొందుతున్నారు. ప్రకటించిన జీవో అమల్లోకి వెళ్తే"కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది అన్నట్టు" కార్మికుడు ఆల్రెడీ పొందుతున్న జీతం తగ్గిపోతుంది. కార్మికుడికి వేతనం ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టత లేకపోవడం మూలంగా, ఇప్పుడు పొందుతున్న జీతం తప్పనిసరిగా తగ్గే అవకాశాలే మెండుగా ఉన్నాయి. గ్రామీణ కార్మికులు అంటే ఎవరు అనేది కూడా స్పష్టత లేదు. కార్మిక సంఘాలు సుదీర్ఘకాలంగా కనీస వేతనం 26,000 ఉండాలని డిమాండ్ చేస్తున్నాయి.





దానికి అనుగుణంగానే వేతన సవరణ చేయాలని టీయుసీఐ డిమాండ్ చేస్తున్నది. ధరల పెరుగుదల 200 శాతం దాటిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రకటనలోని వేతనాలు ఏ రకంగా? ఏ సిరీస్లో జీతాలు పెంచారానేది కూడా తెలియని అయోమయంలోకి కార్మిక వర్గాన్ని నెట్టింది. రాష్ట్రంలో వేతన సవరణ జరగక సంవత్సరాలు అవుతున్నది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వేతనాలు పెరగటం లేదు ఈ స్థితిలో కార్మిక సంఘాల డిమాండ్ శాస్త్రీయంగా, సహేతుకంగా ఉన్నది. వేతనాల పెంపుదలకు డాక్టర్ ఆక్రాయిడ్ సూత్ర ఆధారంగా జీతాలు పెంచాలని టీయుసీఐ కోరుతున్నది. ఈ రాష్ట్రంలో ఉన్న మిగతా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలు ఏమవుతాయో కూడా పేర్కొనలేదు. వీడిఏ అమలు అవుతుందా లేదా అనే స్పష్టత కూడా లేదు. కావున, కార్మిక వర్గానికి అన్యాయం చేయకుండా ప్రస్తుతం పొందుతున్న వేతనాల పైననే కనీసం 2021 సగౌలో నిర్ణయించిన రూ. 18 వేల పైనే జీతాలు పెంచడం, వీడిఎను అమలు చేయడం తప్పనిసరిగా ప్రభుత్వం చేయాలి. మూడు జోన్ల ప్రకటన కూడా అశాస్త్రీయమైనదని తెలియజేస్తున్నాం. 2021 సం++లో రాష్ట్ర ప్రభుత్వం ఐదు జీవోల్లో బేసిక్ వేతనం 18 వేల రూపాయలను నిర్ణయించింది. దానిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కింది. కనుక 21లో ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన జీవోల ప్రాతిపదికగా, మిగతా 68 షెడ్యూల్డ్ జీవోలకు వర్తింపచేయాలి, అని టీయుసీఐ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగుల వేతనాల పెంపును (జీ.ఒ 60) రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి.

# నా కష్టం కంటే వాళ్ల ఆకలి పెద్దది

## - 100 మంది అభాగ్యులకు అన్నదానం

**ఇల్లెందు అర్బన్,మే 22, ప్రభాతవార్త:**




నా గుండె మాత్రం ఆకలితో ఉన్నవాళ్లదగ్గరకుపరిగెడుతుంది ఇది ఇల్లందుకు చెందిన దివ్యాంగుడైన ఆటో డ్రైవర్ మహమ్మద్ ముజాహిద్ మాట.సాజన్ డిసేబుల్ అండ్ ఓల్డేజ్ పర్సన్స్ మానవ సేవా ట్రస్ట్,నిర్వాహకుడైనముజాహిద్, నెలలో మూడువారాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మరోసారి 100 మంది అభాగ్యుల ఆకలి తీర్చారు.ఒకప్పుడుతనలాంటి దివ్యాంగులు, వృద్ధులు రోడ్డున పడి అడుక్కోవడం చూసి చలించిపోయిన ముజాహిద్, వీళ్ల కోసం నేనే ఏదైనా చేయాలి అని కంకణం కట్టుకున్నాడు. సొంత ఆటో నడుపుకుంటూ, వచ్చిన కొద్దిపాటి డబ్బులతోనే ట్రస్ట్ రిజిస్ట్రేషన్ కోసం ఆఫీసుల చుట్టూతిరిగాడు.దివ్యాంగుడివి, నువ్వేం చేస్తావ్ అని ఎగతాళి చేసిన వాళ్లేఉన్నారు. కానీ పట్టు వదలకుండా పోరాడి, ట్రస్ట్ స్థాపించాడు. నా కష్టం నాకు తెలుసు, అందుకే ఇంకొకరు ఆకలితో ఉండడం చూడలేను అంటాడాయన కన్నీళ్లతోఇల్లందు పట్టణంలోని రోడ్లపై, బస్టాండ్ పరిసరాల్లో



ఎండకు, ఆకలికిఅలమటిస్తున్నసుమారు 100 మంది నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు, అనాథలకు వేడి వేడి భోజనం అందించారు. ఒక్కొక్కరి చేతికి అన్నం ముద్ద అందిస్తూ, బాబూ కడుపునిండా తినండి అని ఆప్యాయంగా పలకరించాడు. భోజనంతో పాటు ఎండ తీవ్రతకు తట్టుకోలేకపోతున్న వారికి చల్లని మజ్జిగ ప్యాకెట్లు, మినరల్ వాటర్ బాటిల్స్ ఇచ్చారు. చిరిగిన బట్టలతో ఉన్న కొందరికి కొత్త వస్త్రాలు కూడా అందించి వారి ముఖంలో చిరునవ్వు చూశారు.ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ,మరో వారం రోజుల్లో బక్రీద్ పండుగ. ఆ రోజు నేను నా పిల్లలతో, కుటుంబంతో ఇంట్లో కూర్చుని సంతోషంగా గడిపితే అది వాళ్లకు పండుగ. కానీ నాకు మాత్రం రోడ్డు పక్కన ఆకలితో ఏడుస్తున్న ఒక ముసలమ్మకు అన్నం పెట్టినప్పుడు, ఒక దివ్యాంగుడు అయ్యా నీకు మంచి జరగాలి అని దీవించినప్పుడు వచ్చే తృప్తే అసలైన పండుగ అని గొంతు వణుకుతూ చెప్పారు.నేను ఒక్కడిని, దివ్యాంగుడిని, ఆటో తోలి బతికేవాడిని. నేనే ఇంత చేయగలుగుతున్నాను. మన ట్రస్ట్ మెంబర్స్, ఇల్లందు యువత అంతా నాకుతోడుగా నిలిస్తే ఒక్క ఇల్లందునే కాదు, ఈ జిల్లాలో ఆకలితో ఎవరూ పడుకోకుండా చేయగలం. నాకు ఊపిరి ఉన్నంత వరకు ఈ సేవ ఆగదు అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హమీద్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నాలుగు ఆవులు, ఒక ఎద్దు స్వాధీనం

## - బొలెరో వాహనం సీజ్, ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు

**- ఎస్సై పి.శ్రీకాంత్**

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**






గోవాదశాలకు బొలెరో వాహనంలో నాలుగు ఆవులను, ఒక ఎద్దును తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని ఇరువురు వ్య క్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీకాంత్ శుక్రవారం తెలి పారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో బొలెరో వాహనం ఇల్లందు నుండి ఖమ్మం వైపు వెళ్తుండగా అట్టి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనంలో నాలుగు ఆవులు, ఒక ఎద్దు తాళ్లతో బంధించబడి ఉన్నాయని అట్టి ఆవులను ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ నాగుల్,మహమ్మద్ అల్లా భక్ష అనే ఇద్దరు వ్యక్తులు కలిసి నెమలిపురి గ్రామంలో రైతుల వద్ద కొనుగోలు చేసి ఖమ్మం లోని గోవాదశాలకు తరలిస్తుం డగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఆ వ్యక్తులపై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ట్రాన్స్ఫార్మర్‌లో మంటలు..

**రుద్రంపూర్, మే 22 ప్రభాతవార్త:**

పెరిగిన విద్యుత్ లోడ్‌తో పాటు ఎండ తీవ్రత కారణంగా ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతింటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.శుక్రవారం రుద్రంపూర్ నాలేరియా ప్రాంతంలో ఉన్న పోల్ మౌంటెడ్ ట్రాన్స్ఫార్మర్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రికల్ సిబ్బంది వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ట్రాన్స్ఫార్మర్‌లో ఉన్న ఆయిల్ కారణంగా మంటలు మరింత వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. పెద్ద ప్రమాదం తప్పడంతో కాలనీవాసులు ఊపిరిపీల్చుకున్నారు.



# బంగారం బిస్కెట్లు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని పరారీ అయిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు

## - కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ వెల్లడి

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**

తులం బిస్కెట్ బంగారం కేవలం లక్ష రూపాయలకే ఇస్తామని మాయ మాటలు చెప్పి ఏడుగురు వ్యక్తుల నుండి రూ. 47,40,000 తీసుకొని పరారీ అయిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ శుక్రవారం రాత్రి తెలిపారు. కొప్పెన్ బంజర గ్రామానికి చెందిన బానోత్ అఖిల్ వద్దకు మండల పరిధిలోని బాసిత్ నగర్ గ్రామానికి చెందిన బానోత్ సాయికుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాకు చెందిన వ్యక్తి బోగా లక్ష్మీ నారాయణ ఇరువురు ఈనెల 10న వెళ్లి నీవు మాకు తెలిసిన వ్యక్తి కాబట్టి కేవలం లక్ష రూపాయలకే తులం బిస్కెట్ బంగారం ఇస్తామని ఆశ కల్పించారు. బంగారం బిస్కెట్ నాణ్యమైనదని కూడా చూపించి నమ్మించారు. మీకు తెలిసిన వ్యక్తులకు కూడా బిస్కెట్ బంగారం తక్కువ ధరకే ఇస్తామని వారం రోజుల్లో తిరిగి వస్తామని తెలిపారు. ఈనెల 18న వారి ఇరువురు అఖిల్ వద్దకు వచ్చిబంగారం బిస్కెట్లు ఇస్తామని నమ్మించ డంతో అఖిల్ గ్రామంలోని ఏడుగురు వ్యక్తుల నుండి రూ.47,40,000 ఇప్పిం చారు. ఆ డబ్బులు తీసుకున్న వారు ఇప్పుడే మీ ఏడుగురుకు బంగారపు బిస్కెట్లు తీసుకొని వచ్చి ఇస్తామని చెప్పి కనిపించకుండా పరారీ అయ్యారు.వారి ఆచూకీ కోసం గాలించిన ఫలితం లేకపో వడంతో లబోదిబోమని మొత్తుకున్నారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ అఖిల్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బిస్కెట్ బంగారం పేరుతో డబ్బు లు దండుకొని మోసగించిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపారు.

# పంట వ్యర్థాలను కాల్చకండి

## వ్యవసాయ శాస్త్ర వేత్తలు రైతులకు పిలుపు

*తల్లాడ, మే 22, ప్రభాతవార్త*

పంట వ్యర్థాలను, వరి కొయ్యలను రైతులు కాల్చవద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు వి.జాంబుంబా, ఆర్. శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.




శుక్రవారం మండల పరిధిలోని కేశవాపురం రైతు వేదికలో రైతు వేదికలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, భూసారాన్ని పెంచుకోవాలని సేంద్రియ వ్యవసాయంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నీటి వినియోగం సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి ఆదాపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓ శివకుమార్, ఉపాధ్యాయుడు ఎస్.కె. జాన్‌పాషా, ఏరువ గోపాలరావు, ఆళ్ళ శ్రీను, నర్వనేని శ్రీనివాసరావు, అమరం రాము పాల్గొన్నారు.

# ప్రజా హృదయ నేత రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి మాస్ నేత సేవలు మరువలేనివి

### వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

### జయంతి వేడుకలలో రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి కృష్ణారెడ్డి

*కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:*

దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా హృదయ నేత అని తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి అన్నా రు.వెంకట్ రెడ్డి జయంతి సందర్భంగా కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో వెంకట్ రెడ్డి విగ్రహానికి శుక్రవారంపూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి సేవలను కొనియాడారు.అనంతరం వారు మాట్లాడుతూ మాస్ నేత సేవలు మరువలేనివి అన్నారు.వెంకట్ రెడ్డి ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతిని ధులు, అనుబంధ సంఘాల బాధ్యులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కో రారు.కామేపల్లి మండలం కాంగ్రెస్ కు కంచుకోటని ఆ చరిత్రను ఎన్నటికీ చెరగ నివ్వమని అన్నారు.పార్టీ శ్రేణులను, వెంకట్ రెడ్డి అభిమానులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వెంకన్న ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకలలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రె స్ నాయకులు మద్దినేని రమేష్ బాబు,మండల కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ, అజ్మీర రాందాస్ నాయక్, బాలు నాయక్, సర్పంచులు దారావత్ అనురాధ, కిన్నెర సుజాత, ఇట్టా శ్రీనివాసరావు, నల్లమోతు వెంకట నరసయ్య, వరికోల్లు సైదులు, దేవీలాల్, భూక్య సీతారా ములు, చామంతుల విశ్వనాథం, యువజన కాంగ్రెస్ మండల నాయకులు బోడ రాజేష్, అజ్మీర శివ, అజ్మీర భాస్కర్, రెడబోతు సత్తిరెడ్డి, వల్లభనేని అశోక్, చిన్ననాయక్, నర్సి రెడ్డి, తోటకూరి శ్రీనివాసరావు,సూదనపు కోటయ్య తదితరులు పాల్గొని వెంకట్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడటం జరిగింది.



# నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణే నా బాధ్యత: జారే ఆదినారాయణ

*దమ్మపేట, మే 21 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గంలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే కాకుండా, సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు అశ్వారావుపేట శాసనసభ్యులు



జారే ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని తెలం గాణ రాష్ట్ర సచివాలయంలో (సెక్రటేరియట్) ఎమ్మెల్యే పర్యటించి నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్య బాధితుల నుండి సేకరించిన ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు స్వయంగా అందజేశారు. దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న నియోజకవర్గ నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని కొనియాడారు.నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సక్రమంగా అందేలా తాను నిరంతరం శ్రమిస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

### మిత్రుల సమక్షంలో జన్మదినం జరుపుకునే పార్థు

# పది రోజుల నుండి మృత్యువుతో పోరాటం

*తల్లాడ, మే 22, ప్రభాతవార్త*

స్నేహితుల మధ్య పుట్టిన రోజు జరుపుకోవాల్సిన యువకుడు పది రోజుల నుంచి మృత్యువుతో పోరాడుతున్నాడు. నారాయణపురంకు చెందిన సంగసాని పార్థు పది రోజుల క్రితం నారాయణపురంలో శుభ కార్యం జరుపుతుండగా పార్థు డిజే సౌండ్‌కు డ్యాన్స్ చేస్తూ స్నేహితుల తో కలిసి ఉండగా ఒక్కసారే డిజే శబ్దానికి క్రిందపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు పార్థును ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ఈసిజి తీయించగా డిజే సౌండ్



ప్రభావం మెదడుపై పడటంతో మెదడులోని సున్నితమైన రక్తనాళాలు చిట్లిపోయినట్లు రిపోర్ట్‌లో రావడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు కృంగిపోయారు. పార్థు కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉండగా ఆసుపత్రికి వెళ్ళేందుకు చిల్లిగవ్వ కూడా లేదు. తల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో రూ. 300 వేతనంపై పనిచేస్తుండగా నారాయణపురంకు చెందిన సంగసాని శ్రీను వారి మిత్రులు పార్థు పరిస్థితిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడంతో దాతలు కొంత మేరకు సహకరించగా మెరుగైన వైద్యం కోసం పార్థును హైద్రాబాద్‌కు తరలించారు. శుక్రవారం పార్థు జన్మదినం కావడంతో పది రోజుల నుంచి ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న పార్థును తోటి మిత్రులు కంట తడిపెడుతున్నారు. మాయదారి డిజే ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేయగా పార్థు మాత్రం ఇంకా కోలుకోలేకుండా ఆసుపత్రికి బెడ్డుపై స్పర్శ లేకుండా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతుండటంతో కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. ఆయా కుటుంబాల్లో జరిగే వినోదాలు పార్థు హుషారుగా ఉండేవాడని మిత్రులు వాపోతున్నారు. ఏది ఏమైనా పార్థు కోలుకోవాలని ఆకాంక్షిద్దాం.


# ఆగి ఉన్న ట్యాంకర్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## పదిమందికి తీవ్ర గాయాలు

*వైరా రూరల్ మే 22 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ మండల పరిధిలోని పాలడుగు గొల్లపూడి మధ్యలో మెయిన్ రహదారి పైన శుక్రవారం ఆగి ఉన్న ట్యాంకర్ ను ఢీ కొట్టిన హైదరాబాదు నుంచి మధిర వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్ లో ఉన్న పదిమందికి డ్రైవర్ కండక్టర్ తో సహా తీవ్ర గాయాలు అయ్యాయి, బస్సు అద్దాలు బస్సు ముందు భాగం, ఆయిల్ ట్యాంకర్ ముందు భాగం మేజర్ గా తగిలి నుజ్జునుజ్జయ్యాయి క్షతగాత్రులను ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెనువెంటనే పాలడుగు గొల్లపూడి గ్రామస్తులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మెయిన్ రోడ్డు పక్కన పంట పొలాలలో రైతులు మొక్కజొన్న ఎండిన ఆకులకు మంట పెట్టడం వలన గాలికి మంట, పొగ ఎక్కువై పొగ తీవ్రంగా రోడ్డుపైకి రావటం వలన వలన రోడ్డుపైన రహదారి కనిపించకపోవడంతో రోడ్డు పక్కన పెట్టుకొని ఉన్న ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ రోడ్డు పక్కన బండి ఆపి ఉండటం వలన హైద్రాబాద్ నుంచి వచ్చే బస్ వెనుక నుంచి ఢీ కొట్టడం జరిగింది. ఈ సంఘటనలో బస్సు లారీ మేజర్ గా యాక్సిడెంట్ గా అయింది. పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి ఈ సంఘటనలో బస్సు లారీ మేజర్ గా యాక్సిడెంట్ గా అయింది. పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన స్థలానికి వైరా సీఐ, ఎస్సై పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పటల్ కి తరలించారు. రహదారి మీద ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ను నియంత్రించారు.








# సమస్యలు పరిష్కరించాలని వివోఏల సమ్మె

*దమ్మపేట, రూరల్ మే 22 ప్రభాతవార్త :*

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి, వివోఏ లా పిలుపుమేరకు దమ్మపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మండలంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు చేస్తున్నారు.ఈ సందర్భంగా వివోఏల మండల సంఘ నాయకురాలు కడిమి ధనలక్ష్మి మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో




కుటుంబపోషణ భారంగా మారిందని ప్రభుత్వం తక్షణమే స్పందించి వివోఏ లకు కనీస వేతనం రూ : 26000/ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలానే తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజే యాలని,అర్హులైన వివోఏలకు పదోన్నతి కల్పించాలని కోరారు.వివోఏ లు గా పనిచేస్తున్నవరందరికి సాధారణ ఆరోగ్యబీమ 20 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెచ్చిన 58జి.ఓ ను సవరించి పనిభారం తగ్గించాలన్నారు.ఇప్పటికే ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు తమ డిమాండ్లు నెరవేర్చాలని అర్జీలు పెట్టుకున్న వినతిపత్రాలు అందించిన అధికారుల నుండి కనీస స్పందన కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరి ప్రయత్నంగా సమ్మెబాట పట్టినట్లు తెలుపుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. అప్పటివరకు సమ్మెవిరమించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో టి.బద్రమ్మ, యం. వెంకటమ్మ,యన్. శ్రీలత,బి.భవాని,కె.కమల ,మంగ,సీత,చెన్నమ్మ ,శ్రీలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి మోర్చా పర్యటన ఇన్చార్జిగా రవి

*దమ్మపేట రూరల్ మే 22 ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా పర్యటన, పర్యవేక్షణ రాష్ట్ర ఇంచార్జిగా తంబళ్ల రవికి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా పర్యటన, పర్యవేక్షణ రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్ర కమిటీ లో ఎంపికైన బిజెపి మిత్రులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి గ్రామ పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి.

**ఏన్కూరు..తూతక్కలింగన్నపేట గ్రామాలలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలన.**

**ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ..**

ఏన్కూరు,మే 22, ప్రభాతవార్త :

ఉపాధి హామీ పనులకు ప్రతి గ్రామ పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో కూలీలు హాజరయ్యాలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశించారు.మండలంలోని తూతక్కలింగన్నపేట.. ఏన్కూరు గ్రామా పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె స్వయంగా పరిశీలించారు.గ్రామీ ణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు ప్రభుత్వం నిర్దేశించిన సాంకేతిక..నాణ్యత ప్రమాణాల ప్రకారం జరుగుతు న్నాయా లేదా అని స్వయంగా ఆమె పరిశీలించారు.ఉపాధి హామీ కూలీలతో ఆమె మాట్లాడారు.ఉపాధి హామీ ప థకం ద్వారా గ్రామీణ ప్రజలకు..ఉపాధి..ఆదాయ భద్రతను కల్పిస్తుందని..గ్రామీణ ప్రాంత కూలీలు ఎక్కువ సంఖ్య లో హాజరై ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని.. అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆమె ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనాలు..సకాలంలో పడుతున్నాయా లేదా..మాస్టర్ల నమోదు..హాజరు వివరాలు..మాస్టర్ కార్డులను ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భం గా శ్రీజ మాట్లాడుతూ..ఉపాధి హామీ పనులు ద్వారా ఎక్కువమంది కూలీలకు పనులు కల్పించాలని ఆమె పేర్కొ న్నారు.రాష్ట్రంలో ఎండ తీవ్రత దృష్ట్యా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా..కూ లీల సంఖ్యను పెంచి ఎక్కువ మందికి పని దినాలు కల్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.తీవ్రమైన వేసవి ఉష్ణోగ్రత నేపథ్యంలో..కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను ఉ దయం ఆరు లేదా ఏడు గంటల లోపు (సకాలంలో) పని ప్రారంభించి..చెప్పిన పనిని తొందరగా ముగించుకొని వెళ్ల వలసిందిగా ఆమె సూచించారు.పని ప్రదేశాలలో కూలీల కోసం టెంట్లు..త్రాగునీరు..ఓఆర్ ఎస్ ప్యాకెట్లు..మరియు ప్రధమ చికిత్స కిట్టు వంటి వసతులు కల్పించి అందుబాటులో ఉంచాల్సిందిగా సంబంధిత పంచాయతీ కార్యదర్శు లను ఆమె ఆదేశించారు.ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు..ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో ఉపా ధి పనులు చేసే వారిని గుర్తించి..అందరికీ పనులు కల్పించడంతో పాటు వారు చేసిన పనులకు ఇవ్వాల్సిన డబ్బు లను సకాలంలో అందించాలని ఆమె అన్నారు.స్థానికంగా ఉపాధి పనులపై అవగాహన కల్పించి..అర్హులైన ప్రతి కు టుంబం నుంచి ఎక్కువ మంది కూలీలు హాజరయ్యాలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.పనుల నిర్వహ ణలో పారదర్శకత పాటించాలని..ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని ఆమె ఆదేశించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు..ఉ పాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం వర్షపు నీటి సంరక్షణ..మరియు భూగర్భ జలాలు పెంపు కోసం జల్ సంచాయ్..జన్ భాగీ దారీ కార్యక్రమాలు చేపట్టిందని ఆమె అన్నారు.దీనిలో భాగంగా. ప్రజా భాగ్యస్వామ్యంతో నీటిని సంరక్షి ంచడం..ఇంకుడు గుంతలు పనులను ఈ యాప్ నందు ఫోటోలు తీసి..అప్లోడ్ చేయాలని ఆమె తెలిపారు.ఐదు రోజుల్లోపు పూర్తి చేయాలని ఆమె అన్నారు. వర్షపు నీటి సంరక్షణగా నిర్మాణాలు..నీటి నిర్వహణలో సమాజ పాత్ర ముఖ్యమన్నారు.ఇంటింటికి ఇంకుడు గుం తలు నిర్మించుకొని నీటిని కాపాడుకోవాలి అన్నారు.ప్రజలంతా నీటిని స్వచ్ఛందంగా పొదుపు చేసే విధంగా అవ గాహన కల్పించాలన్నారు.ఉపాధి హామీ పనుల్లో హాజరు శాతం పెంచాలని ఆమె అన్నారు.మండలంలో మంజూ రైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు.గ్రామాలలో మౌలిక వసతులు.. పారిశుద్ధం..నిరంతర పర్యవేక్షణ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా నిర్వహించాలని ఆమె స్ప ష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యశ్రీ,ఏపీడి చలపతిరావు,ఎంపీఓ జీవీఎస్ నారాయణ,ఉపాధి హామీ ఏపివో సూరయ్య,ఈసీలు రాజశేఖర్, నాగేశ్వరరావు,పవన్,ఏఈలు సూర్యనారాయణ,హౌసింగ్ ఏఈలు,వాటర్ షె డ్ పిఓ సురేష్,వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



## మృతురాలి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం

వైరా రూరల్ మే 22 (ప్రభాతవార్త)

వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో గురువారం రాత్రి



అనారోగ్యంతో మృతి చెందిన బూర్గు బాయమ్మ దహన సంస్కారాల కోసం ఆ గ్రామానికి చెందిన మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. శుక్రవారం మృతురాలి బంధువులకు మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య చేతుల మీదగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లికొండ వీరభద్రరావు, మాజీ ఉప సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు, వార్డు మెంబర్ బూర్గు నందిని, మేడా సంపత్, వీరపనేని తిరుపతయ్య, ఈలప్రోలు వేణు, ఏసు కృపా, బూర్గు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను ఆదుకుంటున్న నవ దుర్గ యూత్

కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:

అనారోగ్యం, పేదరికం తో బాధపడుతున్న పలు పేద కుటుంబాలను నవదుర్గ యూ త్ ట్రస్ట్ ఆదుకుంటుంది.ఆ కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, పండ్లు లాంటి పలు నిత్యవసర వస్తువులు ఉచితంగా అందిస్తూ ఆసరాగా నిలుస్తుంది.కామేప ల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన నవదుర్గ యూత్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల వీరబాబు ఆధ్వర్యంలో పలు పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు.శుక్రవారం కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబాలు వేముల భూదేమ్మ, ఎలుగూరి సైదులు కుటుంబాలకు బియ్యం, కూరగాయలు ,పండ్లు,ఇతర నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల వీరబాబు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.పేద ప్రజలు, అనారోగ్యంతో బాధపడే వారికి అండగా ని లుస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో కాలం ఉపేందర్ రెడ్డి,భూక్య శ్రావణ్, మంజుల రామకృష్ణ పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం ఐకేపి వీఓఏ సంయుక్త రాష్ట్ర కమిటీ జేఏసి ఆధ్వర్యంలో శాంతియుత నిరవధక సమ్మె

వైరా టౌన్ మే 22 (ప్రభాతవార్త)

వైరా లో తెలంగాణ రాష్ట్ర ఐకేపీ విఓయే రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వైరా మండలం ఆధ్వర్యంలో శాంతి యుత నిరవధిక సమ్మె చేస్తున్నట్లు సెర్ప్ వైరా మండలం శాఖ నిర్వాహకులు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పలు డిమాండ్లను రాష్ట్ర కమిటీకి తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. విఓవోల కనీస వేతనం 20000వేల కు పెంచాలని సర్ప్ ఉద్యోగాలుగా పరిగణించి హెచ్ఆర్ పాలసీమ చేయాలని అర్హులైన వివో ఏలకు సీసీగా పదోన్నతి కల్పించాలని సామాజిక ఆరోగ్య బీమా సౌకర్యం ట్యాబ్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని పలు డిమాండ్ లతో నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు. ఇప్పటికైనా దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న మా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సమస్యల హక్కులను డిమాండ్లను సానుకూలంగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, శైలజ, ప్రభావతి, నిర్మల, మమతా, తేజ, ప్రభావతి, సంజు, రమాదేవి, రాధామణి, మల్లీశ్వరి, విజయలక్ష్మి ్మ, స్రవంతి, మరియు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు.






## పలు ప్రాంతాల్లో కాలిపోయిన అవెన్యూ ప్లాంటేషన్

**వేలాది రూపాయల వ్యయం వృధాపట్టించుకోని పంచాయతీలు**

కారేపల్లి మే 22 ప్రభాతవార్త

పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించే క్రమంలో ప్రభుత్వం హరితహారం పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల ప్రక్కన అవెన్యూ ప్లాంటేషన్ కు వేలాది రూపాయలు వ్యయం చేసి ఏర్పాటుచేసిన ప్లాంటేషన్లు నేడు అగ్నికి ఆహుతి అవుతున్న గ్రామపంచాయతీలు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్న తీరుకు నిదర్శనం. సింగరేణి మండలం పలు పంచాయతీలను అనుసం



ధానం చేసే రహదారులకు ఇరువైపులా చెట్లు నాటాలని లక్షలాది రూపాయలు వ్యయంతో గతంలో పనిచేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ సంకల్పంతో చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ నేడు గ్రామపంచాయతీల నిరక్ష ్యంతో అగ్నికి ఆహుతి అవుతున్న నియంత్రించే నాధుడే కరువయ్యారు. అయితే అప్పటి ఎంపీడీవో ఎవెన్యూ ప్లాంటేషన్ అగ్ని ప్రమాదాన్ని కారకులైన సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. మండల పరిధిలోనిమాదారం కారేపల్లి రహదారి మార్గంలో బుగ్గ వాగు సమీపంలో ఎవెన్యూ ప్లాంటేషన్కు చెట్లు కాలిపోయాయి. అదేవిధంగా బిక్య తండా నుండి సూర్య తండా వెళ్లి రహదారి కారేపల్లి గుట్ట కింద గుంపు గ్రామాల మధ్య గల రహదారుల పక్కన ఎవెన్యూ ప్లాంటేషన్ చెట్లు కాలిపోయాయి. రహదారుల పక్కన చేలు సాగు చేసిన భూముల్లో చెత్త తగలబెట్టడంతో రహదారి పక్కనే ఉన్న ప్లాంటేషన్ చెట్లకు కాలిపోయినట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించకపోతే లక్షలాది రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్లు కనుమరుగయ్యే సూచనలు అధికంగా ఉన్నాయి.

## డ్రైనేజీ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు

### వార్త ప్రభావం

కారేపల్లి మే 22 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామంలో డ్రైనేజీ కాలువ ప్రభావంతో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను వరుస కథనాలతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో ఎట్టికేలకు జడ్పీ మండల పరిషత్ నిధులతో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఈనెల 16వ తేదీన వార్తాపత్రికలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లేదా అనే శీర్షికతో వచ్చిన కథనానికి సంబంధించి స్పందించిన అధికారులు జిల్లా పరిషత్ నిధులు 15 లక్షలు మండల పరిషత్ నిధులు నాలుగు లక్షల నిధులతో డ్రైనేజీ కాలువ మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు.డ్రైనేజీ సమస్యతో రహదారి మార్గంపై వరద నీరు ఉండడంతో పడుతున్న ఇబ్బందులను పరిశీలించడానికి గత సంవత్సరం అక్టోబర్ 28వ తేదీన మాదారం గ్రామంలో డిప్యూటీ సీఈవో నాగ పద్మజ పర్యటించారు. వార్త వరుస కథనాలతో పాటు పాటు మాదారం గ్రామానికి చెందిన కోటి సరళ సంవత్సరం ప్రజావాణిలో డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు చేశారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్కు ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ ఏడు నెలలు దాటుతున్న ఇంతవరకు డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదని తెలుపుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు అయ్యాయి.





# సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో అన్ని డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలి...

## - ఐఎన్టియుసి నేత క్రాంతి కుమార్...



**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ను ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ శుక్రవారం కలిశారు. సింగరేణిలో సత్తుపల్లి ఏరియా లో ఉద్యోగులను , అధికారులను సమన్వయపరుస్తూ ఉత్పత్తి , రవాణా సాధించుటకు కృషి చేస్తున్న ఏరియా రథసారథి చింతల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిచారు. అనంతరంక్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు జనరల్ మేనేజర్ ద్వారా వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లిలో జిఎం కార్యాలయంప్రారంభించినప్పటికీ వివిధ డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల సుమారు 90 కిలోమీటర్లు ప్రయాణించి కొత్తగూడెం వెళ్లాల్సి వస్తుందనిఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ జీ.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యం ఉత్పత్తిసాధనలోఅత్యధికంగా సత్తుపల్లి ఏరియా నుండి ఉత్పత్తి ,రవాణాజరుగుతున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ స్థానికంగా ఉద్యోగులు ఉండే కాలనీ ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ పీ.వీ.ఎన్ కాలనీలో పార్కింగ్ రూఫ్ షెడ్ , కమ్యూనిటీ హాల్ , ఇండోర్ స్టేడియం , స్విమ్మింగ్ పూల్ , వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేయాలని క్రాంతి కుమార్ కోరారు.




# మొక్కజొన్న, ధాన్యం రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు...

## - బిజెపి నేత డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి..

**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా, వేంసూర్ మండలం లచ్చన్నగూడెం పిఎసిఎస్ పరిధిలో మొక్కజొన్న, వరి ధాన్యం రైతులు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ని వీరంరాజు ద్వారా తెలుసుకున్న భాజపా జాతీయ నాయకులు డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి తక్షణమే స్పందించారు.మొక్కజొన్నరైతులుక్వింటాలుకు రూ.400 నుంచి రూ.500 వరకునష్టపోవాల్సి వస్తోందని, సొసైటీల స్పందన లేకపోవడంతో గత్యంతరం లేక రూ.1500 నుంచి రూ.1700 ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ విషయంపై ఖమ్మం జిల్లా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడిన డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ధాన్యం, మొక్కజొన్న రైతులను దళారులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోకుండా చూడాలని, రైతులకు అన్యాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు. రైతులకు సక్రమంగా కనీస మద్దతు ధర అందేలా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవ భవన్ నిర్మాణ నిధుల మంజూరి చేయండి...

## - బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ శ్రీకాంత్ గౌడ్ హామీ..

**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త:** కుమ్మర్ల సామాజిక ఆర్థిక విద్యా సాంస్కృతిక వికాసానికి యువత మహిళల ఉపాధి సాంకేతిక శిక్షణ వృత్తి నైపుణ్యానికి కేంద్రంగా విలసిల్లే తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవభవన్ నిర్మాణానికి బడ్జెట్ నిధుల కేటాయింపుకు నిధుల మంజూరి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి తెలంగాణ బీ ఖీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తమ సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నేదునూరి కనకయ్య, కొల్లూరి అనిల్ కుమార్లు, యువజన విభాగం అధ్యక్షుడు కాకు లారం కృష్ణ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బీసీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించనున్నట్లు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని సంక్షేమ భవన్ (మాసబ్ ట్యాంక్)లో బీసీ ఫైనాన్సు



కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కాకులారం కృష్ణ తో కూడిన ప్రతినిధుల బృందం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి కాంత్ గౌడ్ కి ఆత్మ గౌరవభవన్ నిర్మాణానికి నిధుల మంజూరి కి వినతిపత్రం సమర్పించినట్లు పత్రికలకు తెలిపారు.

# సింగరేణిలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాల భారీ పెంపు..

## - సింగరేణి కార్మిక కుటుంబాల్లో సంబరాలు...

## - సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్...



**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, సంస్థలు, సేవా రంగాల్లో పనిచేస్తున్న సుమారు 1.11 కోట్ల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిందని ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ఆమోదంతో కార్మిక కుటుంబాల్లో ఆనందోత్సాహాలునెలకొన్నాయని పేర్కొన్నారు. డా. బి. జనక్ ప్రసాద్ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్గా, అలాగే ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్గా ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించిన సమావేశ ఫలితంగానే ఈ నిర్ణయం సాధ్యమైందని తెలిపారు.సత్తుపల్లిలో ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న త్యాగరాజన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకే లాభాలు చేకూర్చి కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేశాయనివిమర్శించారు.సింగరేణిలో గతంలో ఎప్పుడూ లేని విధంగా లాభాల వాటా నుంచి కాంట్రాక్టు కార్మికులకు రూ.5000 అందించిన ఘనత డా. జనక్ ప్రసాద్ నాయకత్వంలోనిఐఎన్టీయూసీ యూనియన్కే దక్కుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని, రాబోయే వేజ్ బోర్డులో సింగరేణి కార్మికులకు మరింత మెరుగైన వేతన ఒప్పందం సాధిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల అభివృద్ధి కోసంనిరంతరంపోరాడుతున్న ఏకైక యూనియన్ ఐఎన్టీయూసీనే అని కార్మికులు గమనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, బ్రాంచ్ సెక్రటరీలు నాగప్రకాష్, మురళీకృష్ణ, పొట్టి కిరణ్, షట్రక్ బాబు, ప్రతాప్ రెడ్డి, జీవ రత్నం,శ్రీధర్, ఇక్బాల్, ఏ.శ్రీధర్, రాజేందర్,అశోక్, సది, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరుకున్న ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె

**కల్లూరు, మే 22, ప్రభాతవార్త:**

కల్లూరు లోని ఐకెపి కార్యాలయం వద్ద ఐకెపి వివో ఏలు ఆధ్వర్యంలో 18వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మె 5వ రోజుకు చేరుకుంది. కనీస వేతన చట్టం అమలు చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు పరచాలని, నేరుగా వేతనం వివోఏల ఖాతాలో జమ చేయాలని, అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ,58 జీవోను సవరించాలని, కోరుతూ గత ఐదు రోజులుగా ఐకెపి కార్యాలయం ముందు నిరవధిక సమ్మె వి ఓ ఏ లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘ అధ్యక్షులు వేము నాగమణి, కార్యదర్శి కే. నీలవేణి, నాయకులు రమాదేవి, విజయలక్ష్మి, శ్రీదేవి ,దేవమణి ,మల్లికా, వెంకట్రావమ్మ ,అరుణ, రజిత ,సుమలత, పద్మ, జ్యోతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి...

## - రైతులకు పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి మే 22 ప్రభాతవార్త :**



ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతుల పక్షపాతిగా ఉంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని దీనిలో భాగంగా 50 సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సత్తుపల్లి, ఏం సూరు, పెనుబల్లి, మండలాలకు చెందిన రైతులకు పచ్చి రొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై ఎమ్మెల్యే చేతుల మీదగారైతులకుఅందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువులు వాడకం వలన, భూమిలో సారం తగ్గిపోవడమే కాకుండా, పర్యావరణం దెబ్బతినడమే కాకుండా అనారోగ్యానికి కూడాప్రజలుగురవుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి , భూమిలో వేసిన పంట వెయ్యకుండా పంట మార్పిడి విధానాన్ని రైతులు అవలంబించాలని, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని రైతులు వినియోగించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై అందించే జిలుగులు, కేజీ 163,50 పైసలు గాక, సబ్సిడీ పోను కేజీ రూ 81,75 పైసలు చెల్లించాలి. జనుము కేజీ రూ 155.50 పైసలు కాగా 50 సబ్సిడీ పోను కేజీ 77.75 పైసలు చెల్లించాల్సి ఉంటుంది. సత్తుపల్లి మండలానికి 950 కింటాలు జీలుగులు, 25 క్వింటాల జనుము విత్తనాలు వచ్చి సిద్ధంగా ఉన్నాయని ఇట్టి పచ్చిరొట్ట ఎరువులను సకాలంలో రైతులు తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్




మట్టా దయానంద్ విజయ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, డిసిసిబి డైరెక్టర్ చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వ్యవసాయ శాఖ అధికారులు, శ్రీనివాస రావు, ప్రసాద్ రాజు, రామ్మోహన్ రావు, ఏ ఈ ఓ లు, రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గా తీగ రమణయ్య బాధ్యతలు శ్రీకారం

*నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త) :*

నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గా రాయగూడెం గ్రామానికి చెందిన తీగ రమణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సహకార సంఘాలకు కొత్త పాలకవర్గాలు నియామకం జరిగే వరకు ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలను తిరిగి కొనసాగించాలని హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఇక్కడి పిఏసిఎస్ చైర్మన్ గా పని చేసిన కోటి సైదారెడ్డి ప్రస్తుతం కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనారు. ఈ సొసైటీ వైస్ చైర్మన్ కూడా రాజీనామా చేశారు. దీంతో, ఇక్కడి పిఏసిఎస్ చైర్మన్ పదవి ఖాళీగా ఉండటంతో ఈ సొసైటీకి చెందిన పాలకవర్గ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైసా శంకర్ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫీసుల్లతో ఈనెల 8వ తేదీన ఇక్కడి పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. కాగా, ఇక్కడి పిఏసిఎస్ పాలకవర్గం లో సీనియర్ సభ్యుడనైన తనకే చైర్మన్ పదవి ఇవ్వాలని ఆ సొసైటీ సభ్యుడైన తీగ రమణయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత ఉన్నతాధికారుల జోక్యంతో ఆ సొసైటీ సీనియర్ సభ్యుడు తీగ రమణయ్య స్థానిక పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తీగ రమణయ్య ను వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కలిసి శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.






## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ దీపికలు, వివోలు నిర్వహిక సమ్మె, ఆందోళ

*నేలకొండపల్లి మే 22 (ప్రభాతవార్త):*

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూతెలంగాణ ఐకెపి, వివో ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దీపికలు,



వివోలు శుక్రవారం నేలకొండపల్లి లోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు నిరవధిక సమ్మె ఆందోళన చేపట్టారు. గ్రామ దీపికలు వివో లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఎగ్జామ్ పాలసీ అమలు చేయాలని, బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికల సంఘం ప్రతినిధులు రాజపుత్ర పార్వతీబాయి, శ్రీలక్ష్మి, సుధారాణి, రేష్మ, లక్ష్మి, వనజ, విజయ, వాణి, శేషమ్మ, మమత, సుజాత, భారతి, వివో లు తదితరులు పాల్గొన్నారు.

## పంట వ్యర్థాల దహనం వద్దు:

**భూమిలో కలిపితే ఎకరాకు పదివేలు మిగులు**

**ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు తప్పవు:**

**మండల అధికారుల స్పష్టీకరణ**

*తిరుమలాయపాలెం, మే 22 (ప్రభాత వార్త)*

పంటల కోత అనంతరం మిగిలే అవశేషాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల భూసారం క్షీణించడంతో పాటు పర్యావరణానికి విఘాతం కలుగుతోందని, ఈ చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మండల స్థాయి అధికారులు తేల్చిచెప్పారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రైతాంగానికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, మండల పంచాయతీరాజ్ శాఖ అధికారి సిలార్ సాహెబ్, మండల సబ్ ఇన్స్పెక్టర్ కూచిపూడి జగదీష్, మండల డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, పంట అవశేషాల దహనం వల్ల భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బతింటుంది. పశు, పక్షాదులు, మానవాళితో పాటు పర్యావరణం తీవ్రంగా ప్రభావితమవుతుంది. వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి, అవశేషాలను భూమిలోనే కలియదున్నితే అవి విలువైన సేంద్రియ ఎరువుగా మారి భూసారం ఇనుమడిస్తుంది. తద్వారా రైతులకు ఆర్థికంగా మేలు కలుగుతుంది అని పేర్కొన్నారు. మండల సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ మాట్లాడుతూ, పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల ప్రక్క పొలాల్లోని పంటలు సైతం దగ్ధమై రైతులు నష్టపోతున్నారు. ఇటువంటి ఘటనలపై కేసులు నమోదు చేయాల్సి వస్తోంది. కావున రైతులు వ్యర్థాలను దహనం చేయకుండా భూమిలో కలిసేలా చర్యలు తీసుకోవాలి. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి మాట్లాడుతూ, పంట అవశేషాలను శీఘ్రంగా కుళ్లబెట్టి భూమిలో కలిపేందుకు మార్కెట్లో బయోడి, ఎక్సెల్, వేస్ట్ డీకంపోజర్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వీటి వినియోగానికి ఎకరాకు అయ్యే ఖర్చు కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే. దీనివల్ల అవశేషాలు వేగంగా విచ్చిన్నమై సేంద్రియ ఎరువుగా మారతాయి. తద్వారా ఎకరానికి 5 కిలోల నత్రజని, 8 కిలోల పొటాషియం, 2 కిలోల భాస్వరంతో పాటు కర్బనం, సూక్ష్మ పోషకాలు భూమికి లభిస్తాయి. దీంతో భూసారం వృద్ధి చెంది ఎకరానికి రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు అదనపు లాభం పొందవచ్చు అని వివరించారు. బయోడి మందును 10 కిలోల తడి ఇసుకతో కలిపి, పొలంలో తగినంత తేమ ఉన్న సమయంలో ఎకరాకు సమానంగా చల్లుకోవాలి. ఈ ప్రక్రియతో నాలుగు నుంచి ఐదు రోజుల వ్యవధిలోనే అవశేషాలు పూర్తిగా కుళ్లి, ఉత్కృష్టమైన సేంద్రియ ఎరువుగా రూపాంతరం చెందుతాయి అని ఎంపీవో సూచించారు. కౌలు రైతులు ఎక్కువగా పంట వ్యర్థాలను దహనం చేస్తున్నారని, వారు ఈ శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే ఎకరానికి రూ.10 వేల వరకు అదనపు ఆదాయం ఆర్జించవచ్చని అధికారులు స్పష్టం చేశారు. పంట అవశేషాల దహనం చట్టరీత్యా నేరమని, రైతులంతా సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు



## ఆసుపత్రికి తాళం, వృద్ధురాలికి నరకయాతన!

**45 డిగ్రీల ఎండలో ద్విచక్ర వాహనంపై మోసుకొచ్చినా వైద్యం కరువు!**

*తిరుమలాయపాలెం, మే 22 (ప్రభాత వార్త)*

ఫోటోలో కనిపిస్తున్న ఈ వృద్ధురాలే జూపెడ గ్రామానికి చెందిన 70 ఏళ్ల అవ్వ. గురువారం మధ్యాహ్నం 45 డిగ్రీల మండే ఎండలో బీపీతో కుప్పకూలిపోయింది. కుటుంబ సభ్యులు ప్రాణాలు కాపాడుకునేందుకు ద్విచక్ర వాహనంపైనే మోసుకుంటూ సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరుగెత్తారు. కానీ అక్కడ తలుపులకు తాళం వేసి ఉంది. డాక్టర్ లేరు, నర్సు లేరు, ఆశా వర్కర్ జాడ లేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్. వైద్యం అందక నీరసించి, నొప్పితో విలవిలలాడుతూ ఇలా పడిపోయింది ఈ అవ్వ. "ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఇదేనా? మా ప్రాణాలకు విలువ లేదా?" అంటూ కుటుంబ సభ్యులు రోదించారు. అదే సమయంలో వైద్య సిబ్బంది మాత్రం "ఫీల్డ్ విజిట్‌కు వెళ్లాం" అని అబద్ధం చెప్పి జూపెడపైనపల్లి మధ్యలోని మామిడి తోటలో బర్త్‌డే పార్టీ చేసుకుంటూ జల్సాలు చేస్తున్నారు. అక్కడ వృద్ధురాలు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతుంటే, అక్కడ పరదాలు కట్టుకుని కేకలు కోసుకుంటూ విందులు చేసుకుంటున్నారు. అంతేకాదు... ఇదే దారుణం! తన నాయనమ్మను కాపాడేందుకు ఆసుపత్రికి వచ్చిన మనవడు, "వైద్యం మానేసి ఇక్కడ జల్సాలు చేస్తున్నారేమిటి?" అని నిలదీసి, ఆధారాల కోసం వీడియో తీశాడు. దాంతో రెచ్చిపోయిన వైద్య సిబ్బంది అతనిపైనే ఉల్టా ఫిర్యాదు చేశారు. "మేము టాయిలెట్‌కు వెళ్తుంటే వీడియో తీశాడు" అని సిగ్గులేకుండా అబద్ధపు పిటిషన్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చారు. తప్పు చేసి దొరికిపోయినా పశ్చాత్తాపం లేదు. పైగా బాధితుడిపైనే నిందలు వేసి కేసులు పెట్టించేందుకు కుట్ర! వృద్ధులను, పేదలను పట్టించుకోకుండా



పనివేళల్లో జల్సాలు చేయడం ఒక నేరమైతే, ప్రశ్నించిన వారిపై అబద్ధపు కేసులు బనాయించడం మరో మహా నేరం. ఇది నిర్లక్ష్యం కాదు... నరహత్యతో సమానం. ఇది వ్యవస్థకే సిగ్గుచేటు. తక్షణమే విధులకు గైర్హాజరైన సిబ్బందిని సస్పెండ్ చేసి, తప్పుడు ఫిర్యాదు చేసినందుకు క్రిమినల్ కేసులు పెట్టాలి. ఈ అవ్వలాంటి పేదలకు న్యాయం జరిగే వరకు ప్రజలు ఊరుకునేది లేదు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి

**83వ,జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు**

*కామేపల్లి, మే 22 (ప్రభాతవార్త):*

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నేత,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి అని,వారిని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం రాంరెడ్డి వెంకట్ రెడ్డి 83వ,జయంతి సందర్భంగాకామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,తోటకూరి శివయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ నాయకులు ఈ ప్రాంతంలో కీర్తిశేషులు అయినప్పటికీ వారి పేరు మాత్రం కొంతకాలం మాత్రమే తలుచుకుంటున్నామని, కానీ రాంరెడ్డి అంటే ఒక బ్రాండ్ లాగా ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను కంటికి రెప్పలా కాపాడుకున్న మహనీయుడు రాంరెడ్డి వెంకటరెడ్డి అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలంటే పదిమందికి ఉపయోగపడే మంచి పని చేయాల్సి ఉంటుందని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పదవిని అనుభవించి కూడా సామాన్యమైన జీవితం గడిపిన వ్యక్తి,నిస్వార్థ రాజకీయంతో ప్రజల గుండె ల్లో గూడు కట్టుకున్న వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా వారిని ఆదర్శంగా తీసుకుని యువత బాధ్యతతో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి రామనాథం,మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, సర్పంచులు రెడ్యా,జి.భాషా,ఉప సర్పంచులు మేకల మల్లికార్జునరావు,కొమ్మినేని శ్రీనివాసరావు, యడ్లపల్లి బాబు, ఆర్.కోటేశ్వరరావు, బి.సుమన్,కోటి, అంబటిపూడి సత్యం,మొగిలి శ్రీను,బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్ , బాదావత్ నాగరాజు,ఐతన బోయిన విట్టల్ రావు, ఉప్పుగండ్ల భద్రరావు,దుద్దుకూరు నాగేశ్వరరావు,పోట్ల శ్రీకాంత్, ఏపూరి మల్లయ్య,సింగం వెంకన్న,మాజీ ఎంపీపీ బానోత్ సునీత రాందాస్, బానోత్ లాల,పుచ్చకాయల అప్పారావు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు సొసైటీ డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు,రాంరెడ్డి వెంకటరెడ్డి అభిమా నులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నా రు.



# దళితుల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి

**మహనీయుల త్యాగాలను భావితరాలకు అందించడం అందరి బాధ్యత...**

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, మే 22 ప్రభాతవార్త:** దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ దళితుల హక్కుల సాధన, అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వంటి సామాజిక దురాచారాలను రూపుమాపేందుకు ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దళిత ఉద్యమ పితామహుడిగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ అన్నారు. దళితులలో చైతన్యం తీసుకురావడానికి ఆయన అహర్నిశలు శ్రమించారని తెలిపారు. మహనీయుల చరిత్ర, ఆశయాలు, త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు . దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు చూపిన మార్గాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ పై సమీక్ష

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం టౌన్, మే 22 ప్రభాతవార్త** గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ నిర్వహిస్తున్న "100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంపై డిఎంహెచ్ఓ కార్యాలయంలో జూమ్ సమీక్ష సమావేశం శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాంరాథోడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్చి 24 నుండి జూలై 5 వరకు కొనసాగుతుందని, ఈ సందర్భంగా జిల్లాలో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 92 హై రిస్క్ గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటి వరకు అందులో 45 గ్రామాలలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక క్యాంపులకు 7,074 మంది హాజరయ్యారు. మొత్తం 4,698 మందికి స్క్రీనింగ్‌తో పాటు ఛాతీ ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. అందులో 89 మందిని టిబి వ్యాధిగ్రస్తులుగా గుర్తించి వారికి చికిత్స ప్రారంభించడం జరిగినదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మినిస్ట్రీ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఢిల్లీకి చెందిన అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా విస్తృతంగా సర్వేలు నిర్వహించి టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. అలాగే క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని, ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను పెంచాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, క్వాలిటీ మేనేజర్ శృతి డిపి యు సలిత పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం**

**పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, మే 22 ప్రభాతవార్త** జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసీ కార్యాలయం లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగంతో వ్యక్తుల జీవితాలు దుర్భరమవుతాయని, ముఖ్యంగా యువత వీటి బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, కార్మికులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో గంజాయి సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సంబంధిత శాఖలన్నీ ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేస్తూ నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గత సమావేశం నుండి ప్రస్తుత సమావేశం వరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఆర్టీసీ ద్వారా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్టీసీ కండక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వస్తువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడగాల్పుల వేళ... వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా చర్యలు !

మొదటి పేజీ తరువాయి..

బయటికి రావద్దని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఫ్లెక్సీ ల పై వివరాలను రాసి ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరి కొయ్యలకు నిప్పులు పెట్టకుండా పోలీస్ శాఖ అధికారులు చైతన్య పరుస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పులు పెడుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిని నియంత్రించే చర్యలపై పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఎంతో సీరియస్ గా ఉంది. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తమయ్యారు.

## పేటలో భారీగా గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి..

విలువైన 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్పీ శుక్రవారం మీడియాకు వివరాలు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలలో భాగంగా పోలీసులు మారుతి బాలెనో కారు, లారీని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద జీలుగుమిల్లి వైపు నుండి అశ్వారావుపేటకు వస్తున్న సమయంలో తనిఖీ చేశారు. వాహనాలను పరిశీలించగా బాలెనో కారు డిక్కీలో ఒక్కొక్కటి 10 కిలోల బరువున్న 5 గంజాయి ప్యాకెట్లు, టాటా లారీలో కేబిన్ వెనుక భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన సీక్రెట్ చాంబరులో ఒక్కొక్కటి 10 కిలోల బరువున్న 25 గంజాయి ప్యాకెట్లు దాచినట్లు గుర్తించారు. బ్రౌన్ కలర్ ప్లాస్టర్ టేపుతో చుట్టబడి ఉన్న మొత్తం 30 ప్యాకెట్లలో 300 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన రాజేష్ పూరి, షహజాద్ ఖాన్, రాజస్థాన్ కమలేశ్ శర్మ, రమేష్ చంద్రలను పోలీసులు అదుపులోకి తీసుకోగా ఒరిస్సాకు చెందిన వంతాల క ష్ణ, విక్కీలు వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. వీరు పరారీలో ఉన్నారు. కాగా ఆ గంజాయిని రాజస్థాన్ రాష్ట్రానికి తరలించి గోపాల్ భీల్ అను వ్యక్తికి అధిక ధరలకు విక్రయించి అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రవాణా చేస్తున్నట్లు వెల్లడించారు. పోలీస్‌లు లారీ, మారుతీ బొలోనో, నాలుగు సెల్‌ఫోన్‌లు, 300ల కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎన్‌డిపిఎస్ సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠాలో ఇంకా సంబంధం ఉన్న ఇతర నిందితులను గుర్తించి పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. పోలీస్‌లను ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్‌కుమార్, స్థానిక సిఐ నాగరాజు, ఎసై యయాతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం దగ్ధం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 22**



గత వారం రోజులుగా వాతావరణంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయి. సూర్యుని ప్రతాపానికి జనం విలవిల్లాడుతున్నారు. పగలు ఇళ్లలో నుంచి బయటకు వెళుతుండగా వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి కాలిపోయింది. జూలూరుపాడు వైపు నుంచి తల్లాడ వైపు మధ్యాహ్నం వేళ మండే ఎండలో వెళుతుండగా మార్గం మధ్యలో వాహనంలో ప్రమాదాన్ని పసిగట్టిన వాహనదారుడు వెంటనే రోడ్డు పక్కన వదిలేశాడు. ఎండ తీవ్రత, వేడి గాలులు ఎక్కువగా ఉండటంతో వాహనం నుంచి మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటంతో ద్విచక్ర వాహనం క్షణాల్లో దగ్ధమైంది. వాహనంపై ఉన్న వారి వెంట చిన్న పాప కూడా ఉన్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారిపై సంఘటన జరగడంతో ఇరువైపులా కొద్దిసేపు వాహనాలు నిలిచిపోయాయి. అకస్మాత్తుగా జరిగిన సంఘటనలో వాహనదారులకు నేను ప్రమాదం తప్పినట్లయింది. కానీ ప్రమాదానికి గురైన వాహనంపై ప్రయాణిస్తున్న వారికి సంబంధించిన వివరాలు మాత్రం తెలియరాలేదు.